
Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 375 | హైదరాబాద్ | ఆదివారం | 29 -09 - 2024 | పేజీలు: 8 | రూ.3/-






## అన్ని సేవలు కలిపి డిజిటల్ కార్డులు

- రేసన్ కార్డు వివరాల ఆధారంగా రూపకల్పన
- మహిళల పేరుతో జారీకి సిఎం రేవంత్ ఆదేశం

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్ 28:** ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డుల స్థానంలో అన్ని సేవలనూ కలిపి ఒకే ఫ్యామిలీ డిజిటల్ కార్డు కిందకు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై సిఎం రేవంత్ సమీక్షించి పథకాన్ని ముందుకు తీసుకుని వెళ్లాలని సూచిచారు. ఈ క్రమంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ, విధివిధానాలపై సీఎం రేవంత్ రెడ్డి శనివారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం జారీ చేసే ఫ్యామిలీ డిజిటల్ కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తిస్తామని తెలిపారు. కుటుంబ సభ్యుల పేర్లు, వారి వివరాలున్నింటినీ కార్డు వెనుక పొందుపర్చాలని

వివరాలు 2లో

## పేదలకు న్యాయం దక్కేలా చూడండి




- న్యాయవ్యవస్థలోనూ కృత్రిమ మేధ అమలు
- నల్సార్ విద్యార్థులకు డిగ్రీలు, బంగారు పతకాలు ప్రదానం
- నల్సార్ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముర్ము

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్ 28 :** దేశంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడంతో పాటు అలాంటి ఉదంతాల్లో.. కేసుల సత్వర పరిష్కారం దిశగా జాతీయ స్థాయిలో నెట్ వర్క్ ఉండాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.నల్సార్ యూనివర్సిటీ అనేక రంగాల్లో ముందంజ వేసిందని ఈ నేపథ్యంలో తన పూర్వ విద్యార్థులతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న మహిళా న్యాయవాదులు, న్యాయ విద్యార్థులతో ఓ నెట్ వర్క్ ఏర్పాటుకు కూడా కృషి చేయాలని సూచించారు. శనివారం హైదరాబాద్ లోని నల్సార్ యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ హైకోర్టు గవర్నర్ అలోక్ అరాధే, తదితరులు హాజరైన ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బంగారు పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. న్యాయవాదులు అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయం అందించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. సంపన్నులకు లభించే న్యాయం నిరుపేదలకు లభించకపోవడం దురదృష్టకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో మంచి మార్పు రావాలని ఈ మార్పును మీతరం న్యాయనిపుణులు మార్గదర్శకులుగా నిలవాలన్నారు. చంద్రగుప్త మౌర్య కాలంలోనే ఆయన మంత్రి చాణక్యుడు తన ప్రసిద్ధ గ్రంథం అర్థశాస్త్రంలో ప్రతి 10 గ్రామాలకు ముగ్గురు

వివరాలు 2లో

## మూసీ సుందరీకరణలో రేవంత్ రెడ్డి ఘరానా మోసం

- మూడింతలు అంచనాల పెంపు వెనక కుట్రలు: కెటిఆర్



**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్ 28:** మూసీ సుందరీకరణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి ఘరానా మోసానికి దిగారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామారావు( ఆరోపించారు. మూసీ సుందరీకరణకు అంచనాలు అమాంతంగా ఎందుకు పెంచారని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. రూ.50 వేల కోట్ల అంచనాలను రూ.1.50 లక్షల కోట్లకు ఎందుకు పెంచారన్నారు. మూసీ ద్వారా ఎంత మందికి తాగునీరు, సాగునీరు ఇస్తారని ప్రశ్నించారు. ' మొన్న.. 50 వేల కోట్లు అయితదన్నరు. నిన్న.. 70 వేల కోట్లు వెచ్చిస్తామన్నరు. నేడు.. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తామంటున్నరు. తెలంగాణ రైతుల తలరాతను మార్చిన కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ. 80 వేల కోట్లయితేనే గల్లీ నుంచి ఢిల్లీదాకా గగ్గోలుపెట్టింది కాంగ్రెస్. మరి.. సుందరీకరణకే..

వివరాలు 2లో

## వేర్పాటువాదం..రక్తపాతానికి చోటులేదు



- బిజెపి పాలన కోరుకుంటున్న కాశ్మీర్‌లో ప్రజలు
- మూడో విడత ప్రచారాంలో ప్రధాని మోడీ

**తెలంగాణవీణ/జమ్మూ,సెప్టెంబర్ 28:** తొలి రెండు విడతల పోలింగ్ అనంతరం జమ్మూకశ్మీర్‌లో తొలిసారి పూర్తి మెజారిటీతో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమైందని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. అక్టోబర్ 1న తుది విడత పోలింగ్ నేపథ్యంలో శనివారంనాడిక్కడ జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ

వివరాలు 2లో

## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తాం

- ఎన్నికల ప్రచారంలో ప్రియాంక హామీ




## హైడ్రా అంటే భద్రత.. భరోసా

- హైడ్రాను బూచిగా చూపి తప్పుడు ప్రచారం
- ప్రభుత్వ స్థలాలు, చెరువులు రక్షించుకోవాల్సిందే
- హైడ్రాలాంటి వ్యవస్థ దేశంలో ఎక్కడా లేదు
- కబ్జాల వెనక ఎందరో పెద్దలు ఉన్నారు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ




## మూసీలో పారుతున్న పేదల కన్నీళ్లు

పేదల కన్నీళ్లపై అభివృద్ధి ఎలా సాధ్యం: మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు




## మూసీ నిర్వాసితుల్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం

- మూసీ సుందరీకరణతో మారనున్న భాగ్యనగరం
- వర్షాకాలంలో వరదలు రాకుండా విస్తరణ
- ఇప్పటికే ప్రణాళికలు రూపొందించిన ప్రభుత్వం
- కార్పోరేషన్ ఎండి దానకిశోర్ వెల్లడి




## కాంగ్రెస్‌లో బిసిలకు పెద్దపీట

- త్వరలోనే కార్యవర్గం కూర్పుపై చర్చిస్తా
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



## కేబీఆర్ పార్కు చుట్టూ 6 జంక్షన్ల అభివృద్ధి

### రూ.826 కోట్ల ప్రాజెక్టుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్ 28:** నగరంలోని కేబీఆర్ పార్కు చుట్టూ 6 జంక్షన్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ.826 కోట్లతో ఆరు జంక్షన్లను అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదముద్ర వేశారు. ఇటీవల ఆరు జంక్షన్ల అభివృద్ధి నమూనా వీడియోలను జీహెచ్‌ఎంసీ విడుదల చేసింది. హెచ్‌సీఐటీఐ ప్రాజెక్టులో భాగంగా వీటిని రెండు ప్రాజెక్టులుగా జీహెచ్‌ఎంసీ అభివృద్ధి చేయనుంది. మొదటి ప్యాకేజీలో రూ.421 కోట్లతో జూబ్లీహిల్స్ చెక్ పోస్టు జంక్షన్, కేబీఆర్ ఎంట్రెన్స్ జంక్షన్ అభివృద్ధి చేయనున్నారు. రెండో ప్యాకేజీలో రూ.405 కోట్లతో రోడ్ నెం.45 జంక్షన్, ఫిల్మ్ నగర్ జంక్షన్, మహారాజా అగ్రసేన్ జంక్షన్, క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ల అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందించారు.

## అక్రమంగా బంగారం తరలిస్తున్న ముఠా అరెస్ట్

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్ 28:** కోయం బత్తూరు నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా బంగారం తరలి స్తున్న ముఠాను డీఆర్ఐ అధికారులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 4.7 కేజీల విదేశీ బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రోడ్డు మార్గం ద్వారా విదేశీ బంగారాన్ని తీసుకొ స్తున్నారన్న సమాచారంతో నగర శివారులోని రాయికల్ టోల్ వద్ద కారును అడ్డుకొని అధికారులు సోదాలు చేశారు. కారు హ్యాండ్ బ్రేక్ దిగువన ప్రత్యేకంగా తయారు చేసిన క్యావిటీ లో బంగారం దాచినట్టు గుర్తించారు. బంగారం తరలిస్తున్న ముగ్గురి పైనా కస్టమ్స్ చట్టం 1962 నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసిరిమాండ్‌కుతరలించామనిడీఆర్ఐ అధికారులు వెల్లడించారు.

## అన్ని సేవలు కలిపి డిజిటల్ కార్డులు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ డేటా ఆధారంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం కుటుంబాలను నిర్ధారిస్తామని పేర్కొన్నారు. అక్టోబర్ 3వ తేదీ నుండి పైలెట్ ప్రాజెక్ట్‌గా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డిజిటల్ కార్డులోనే రేషన్, ఆరోగ్య, ఇతర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల వివరాలు ఉంటాయని పేర్కొన్నారు.మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, సీఎస్ శాంతి కుమారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, అధికారులు పాల్గొన్నారు.

# మూసీలో పారుతున్న పేదల కన్నీళ్లు

### - పేదల కన్నీళ్లపై అభివృద్ధి ఎలా సాధ్యం

### - మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్ 28:** మూసీ నది సుందరీకరణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి వేల మందిని నిరాశ్రయులను చేస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. మూసీ నది పరివాహక ప్రాంతంలో నిర్మించుకున్న ప్లాట్లన్నీ కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే రిజిస్ట్రేషన్ చేయబడ్డాయని హరీశ్‌రావు గుర్తు చేశారు. గాంధీ ఆస్పత్రి వద్ద హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.గత కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాల హయాంలో వారి ప్లాట్లు రిజిస్ట్రేషన్లు అయ్యాయి. ఈ ఇండ్లలో నివసిస్తున్న వారు కరెంట్ నల్లా బిల్లులు కడుతున్నారు. నది పరివాహక ప్రాంతంలో 40 ఏండ్ల నుంచి జీవిస్తుంటే నేలమట్టం చేసే అధికారం నీకు ఎవరిచ్చారు..? మూసీ సుందరీకరణ పేరుతో వేల మందిని నిరాశ్రయులను చేస్తున్నవ్ అని హరీశ్‌రావు మండిపడ్డారు.నీ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన 2013 భూసేకరణ చట్టం ప్రకారం.. నిర్వాసితుల ఇండ్లు తీసుకోవాలంటే నష్ట పరిహారం చెల్లించి, కొత్తగా డబుల్ బెడ్రూం ఇవ్వాలని ఉంది. జీవనోపాధి కింద రూ. 5 లక్షలు ఇవ్వాలని నీ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన 2013 చట్టం చెబుతుందని హరీశ్‌రావు గుర్తు చేశారు.పేదలను ఒప్పించి చేయాలి తప్పా.. ఈ బెదిరింపులు సరికాదు. శని, ఆదివారాల్లో కూలగొట్టే ప్రయత్నాలు చేయడం మూర?త్వం. సీఎంగా పేదలకు సహాయం చేయ్.. కన్నీళ్లు పెట్టించకు. లక్షలాది మంది నిద్ర పోని పరిస్థితి తెచ్చావ్.. భయభ్రాంతులకు గురి చేస్తున్నవ్.. ప్రజలకు ఇచ్చిన హామీలు చేయ్.. 2013 భూసేకరణ చట్టం ప్రకారం ప్రజల హక్కులను కాపాడాలి. బలవంతంగా ఖాళీ చేస్తామంటే బీఆర్ఎస్ పార్టీ ఊరుకోదు. ఎవరూ ఆత్మహత్య చేసుకోవద్దు.. బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. జీవించి పోరాడాలి. పోరాడి సాధించుకోవాలి.. ప్రాణాలు తీసుకోవద్దు అని హరీశ్‌రావు బాధిత కుటుంబాలను విజ్ఞప్తి చేశారు.



# పేదలకు న్యాయం దక్కేలా చూడండి

(మొదటి పేజీ తరువాయి)

న్యాయమూర్తుల బెంచ్ ఉండాలని చెప్పారని, అర్థశాస్త్రంలో సామాజిక న్యాయం గురించి ఎన్నో అంశాలు ప్రస్తావించారన్నారు. కేసులు పరిష్కారం అయ్యే వరకు జడ్జీలు, పిటిషనర్ల మధ్య ఎలాంటి ప్రైవేట్ సంభాషణలు ఉండకూడదని చెప్పారన్నారు. మన దేశంలో న్యాయ సంప్రదాయాలు ఎంతో ఉన్నతమైనదని, న్యాయం కోసం మహాత్ముడు పోరాటం చేశారన్నారు. పేద రైతులకు ఇండిగో వ్యాపారుల నుంచి జరుగుతున్న అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ చంపారన్ ఉద్యమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. నల్సార్ విశ్వవిద్యాలయం కృత్రిమ మేధ (ఏఐ)ను ఒక అధ్యయనాంశంగా గుర్తించి, ఈ రంగంపై దృష్టి సారించడం సంతోషదాయకమన్నారు. ఇక్కడ జంతు న్యాయ కేంద్రం ఏర్పాటు తనకెంతో సంతోషం కలిగించిందని, దాదాపు రెండు దశాబ్దాల కిందట నేను ఒడిషా మత్స్య-జంతు వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసిన రోజులు నాకు గుర్తుకొస్తున్నాయన్నారు.

## మూసీ సుందరీకరణలో రేవంత్ రెడ్డి ఘరానా మోసం

(మొదటి పేజీ తరువాయి)

రూ.లక్షా యాభై వేల కోట్లా..! పదిహేను పక్కన ఇన్ని సున్నాలా..!! ఇంతకీ మూసీ ప్రాజెక్టుతో.. మురిసే రైతులెందరు..! నిల్వ ఉంచే టీఎంసీలెన్ని..! సాగులోకి వచ్చే ఎకరాలెన్ని..!! పెరిగే పంటల దిగుబడి ఎంత..!! తీర్చే పారిశ్రామిక అవసరాలెంత..!!! కొత్తగా నిర్మించే భారీ రిజర్వాయర్లెన్ని..!!! పుట్టిన గడ్డపై.. మమకారం లేని.. ముఖ్యమంత్రి గారికి..పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకన్నా.. మూసీ ప్రాజెక్టుపైనే ఎందుకింత మక్కువ ?? చివరిదశలో ఉన్న ప్రాజెక్టును పక్కనపెట్టి.. కోల్డ్ స్టోరేజీలోకి నెట్టి మూసీ చుట్టే ఎందుకింత మంత్రాంగం..?? లండన్ లోని థేమ్స్ లాగా మారుస్తామనే వ్యూహం వెనక థీమ్ ఏంటి ? గేమ్ ఎ÷-లాన్ ఏంటి ?? మూడింతలు పెంచిన మూసీ అంచనా వ్యయం కాంగ్రెస్ ధనదాహానికి సజీవ సాక్ష్యం. తట్టెడు మన్ను తీయకముందే.. కోట్లు తన్నుకుపోయే కుట్రకు తెరతీస్తే భరించం. 'మూసీ రివర్ ఫ్రంట్' పేరిట..బ్యాక్ డోర్ లో జరుగుతున్న బాగోతాన్ని తెలంగాణ సమాజం అనుక్షణం గమనిస్తోంది. కుంభకోణాల కాంగ్రెస్ కు కర్రుగాల్చి వాతపెడుతుంది' అని కేటీఆర్ హెచ్చరించారు.మూడింతలు పెంచిన అంచనా వ్యయం కాంగ్రెస్ ధన దాహానికి సజీవసాక్ష్యం' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## మూసీ నిర్వాసితుల్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం


- మూసీ సుందరీకరణతో మారనున్న భాగ్యనగరం
- వర్షాకాలంలో వరదలు రాకుండా విస్తరణ
- ఇప్పటికే ప్రణాళికలు రూపొందించిన ప్రభుత్వం
- కార్పొరేషన్ ఎండి దానకిశోర్ వెల్లడి



**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్ 28 :** మూసీ నది ప్రక్షాళన కోసం ఆ నది పరివాహక ప్రాంతంలో ఉన్న నివాసితులను వేరే ప్రాంతాలకు తరలిస్తున్న సంగతి తెలిసిందే. అయితే మూసీ నదిలో ఉన్న ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారని ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ దాన కిశోర్ కీలక సమాధానం ఇచ్చారు.ఎంజీబీఎస్ వద్ద మూసీలోనే మెట్రో రైలు స్టేషన్ నిర్మించారు. దాని పరిస్థితి ఏంటని దాన కిశోర్‌ను మీడియా ప్రతినిధి ప్రశ్నించారు. దాన కిశోర్ స్పందిస్తూ.. మూసీలో ఉన్న ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్ గురించి కూడా చర్చించి తగిన రీతిలో స్పందిస్తాం. ఈ మెట్రో స్టేషన్‌పై ఎన్జీవోలు కూడా మమ్మల్ని అడిగారు. అది కొంచెం సిరీయస్ అంశం. ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు దాన కిశోర్.ప్రయివేటుకు సంబంధించిన అక్రమణలను తొలగిస్తున్నారు కదా.. మరి గవర్నమెంట్ ఆస్తుల విషయంలో గవర్నమెంట్ ఎలా రియాక్ట్ కాబోతుందన్న ప్రశ్నకు.. పై స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. ఎన్జీవోలు కూడా అదే అడిగారు. దీనిపై తప్పకుండా సరైన సమయంలో స్పందిస్తాం అని దాన కిశోర్ బదులిచ్చారు.

# హైడ్రా అంటే భద్రత..భరోసా

- హైడ్రాను బూచిగా చూపి తప్పుడు ప్రచారం
- ప్రభుత్వ స్థలాలు, చెరువులు రక్షించుకోవాల్సిందే
- హైడ్రాలాంటి వ్యవస్థ దేశంలో ఎక్కడా లేదు
- కబ్జాల వెనక ఎందరో పెద్దలు ఉన్నారు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ



**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్ 28:** ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించే బాధ్యత హైడ్రాకు ఉందని కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. హైడ్రా అంటే భరోసా, బాధ్యత.. దీనిపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయొద్దని ఆయన సూచించారు. మూసీ, హైడ్రాపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఏవీ రంగనాథ్ మాట్లాడారు.కొన్ని కట్టడాలను కూల్చితే హైడ్రా బాగా పని చేస్తుందని కితాబిచ్చారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకే సీఎం హైడ్రాను తీసుకొచ్చారు. విపత్తు నిర్వహణ, ఆస్తుల పరిరక్షణ హైడ్రా బాధ్యత. ఎన్ కన్వెన్షన్‌ను కూల్చేశాం.. దాని పక్కన ఉన్న గుడిసెలను కూల్చలేదు. ప్రజలు నివసిస్తున్న భవనాలను అసలు కూల్చలేదు. ఇటీవల కూకట్‌పల్లి నల్ల చెరువులో ఆక్రమణలను కూల్చేశాం. ముందస్తు సమాచారం ఇచ్చినా కొందరు ఖాళీ చేయలేదు. అక్రమ కట్టడాలను మాత్రమే కూల్చివేశాం అని రంగనాథ్ పేర్కొన్నారు.అమీన్‌పూర్‌లో ప్రభుత్వం భూములు పెద్ద ఎత్తున అన్యాక్రాంతం అయ్యాయి. అమీన్‌పూర్‌లో గతంలో ఓ హాస్పిటల్‌ను కూల్చినా మళ్లీ నిర్మించారు. అమీన్‌పూర్‌లో హాస్పిటల్‌ను కూల్చేశారని ప్రచారం చేస్తున్నారు. అమీన్‌పూర్‌లో కూల్చిన ఆస్పత్రిలో రోగులెవరూ లేరు.. వీడియో రికార్డు కూడా చేశాం అని పేర్కొన్నారు.హైడ్రా మీద భయంతో బుచ్చమ్మ అనే వృద్ధురాలు ఆత్మహత్య చేసుకుంది. బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసి చాలా బాధపడ్డాను. బుచ్చమ్మను కొందరు భయపెట్టారు. హైడ్రా అంటే భరోసా, బాధ్యత.. దీనిని బూచిగా చూపించొద్దు. సరైన సమయం ఇచ్చిన తర్వాతే ఆక్రమణలు కూల్చివేస్తున్నాం. ఇప్పుడు కాకపోతే, ఇంకెప్పుడు చెరువులు, నాళాలను కాపాడుకోలేం అని రంగనాథ్ తెలిపారు.పరిశుభ్రమైన వాతావరణం అనేది రాజ్యాంగంలో భాగం. పరిశుభ్రమైన వాతావరణం జీవించే హక్కులో భాగం. ప్రభుత్వ ఆస్తులను రక్షించాలని రాజ్యాంగంలో పేర్కొన్నారు. పేదలకు ఇబ్బంది చేయాలనేది హైడ్రా అభిమతం కాదు. అసదుద్దీన్ ఓవైసీ, మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డికి చెందిన కాలేజీలపై ఫిర్యాదులు వచ్చాయి. విద్యా సంవత్సరం నష్టపోతుందనే వాటిపై చర్యలు తీసుకోలేదు. అక్రమ కట్టడాలపై వెనుక పెద్దవాళ్లు ఉన్నారని రంగనాథ్ పేర్కొన్నారు.

# వేర్పాటువాదం..రక్తపాతానికి చోటులేదు

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. ఉగ్రవాదం, అవినీతి అంశాలకు సంబంధించి కాంగ్రెస్, దాని భాగస్వామ్య పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్, మెహబూబా ముఫ్తీ సారథ్యంలోని పీడీపీపై విమర్శలు గుప్పించారు. మొదటి రెండు విడతల పోలింగ్ సరళితో బీజేపీ తొలిసారి జమ్మూకశ్మీర్‌లో పూర్తి మెజారిటీ సాధించడం ఖాయమైంది. బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు. రెండు విడతల్లో ప్రజలు భారీగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో బీజేపీ గెలుపు తథ్యమైందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ప్రజల అభిమతంతో తొలిసారి జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పడనుందని, ఇక్కడ ఎన్నో ఆలయాలు ఉన్నాయని, ఈ అవకాశాన్ని వదులుకోవద్దని, బీజేపీ ప్రభుత్వం ప్రజల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తుందని భరోసా ఇచ్చారు. జమ్మూకశ్మీర్‌లోని కాంగ్రెస్, ఎన్సీ, పీడీపీల 'మూడు కుటుంబాల' పాలనతో ప్రజలు విసిగిపోయారని, ప్రజలు శాంతిని కోరుకుంటున్నారని ప్రధాని అన్నారు. అవినీతి, ఉద్యోగాల్లో వివక్ష తిరిగి చోటుచేసుకోరాదని, వేర్పాటువాదం, రక్తపాతానికి ఇంకెంత మాత్రం చోటులేదని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలు శాంతిని కోరుకుంటున్నారు. తమ పిల్లలకు మంచి భవిష్యత్తును ఆశిస్తున్నాను. ఆ కారణంగానే జమ్మూకశ్మీర్ ప్రజలు బీజేపీ పాలన రావాలని కోరుకుంటున్నారు' అని మోదీ అన్నారు. 2016 సెప్టెంబర్ 18న భారత్ చేపట్టిన సర్జికల్ దాడులను ప్రధాని గుర్తుచేస్తూ, సరిహద్దు ఉగ్రవాదంపై సర్జికల్ దాడులతో ప్రపంచానికి తాము విస్పష్టమైన సందేశం ఇచ్చామని, ఇది న్యూ ఇండియా అని, ఉగ్రవాదాన్ని సహించేది లేదని చాలా స్పష్టంగా తెలియజేశామని అన్నారు. ఉగ్రవాదులు తెగబడితే వారెక్కడున్నా మోదీ వెతికి పట్టుకుంటారనే విషయం వారికి బాగా తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం సర్జికల్ దాడులకు ఆధారాలు చూపెట్టమని ఆర్మీని నిలదీస్తోందని ప్రధాని విమర్శించారు. కాగా, అక్టోబర్ 1న జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల తుది (మూడవ) విడత పోలింగ్ జరగనుంది. అక్టోబర్ 8న ఫలితాలు వెలువడతాయి.

## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తాం

### - ఎన్నికల ప్రచారంలో ప్రియాంక హామీ




**తెలంగాణవీణ/శ్రీనగర్,సెప్టెంబర్ 28 :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని ఆ పార్టీ నేత ప్రియాంక గాంధీ వాద్రా తెలిపారు. దేశవ్యాప్తంగా భావోద్వేగాలను రాజేయడానికి జమ్మూకశ్మీర్‌ను ఓ పావుగా భాజపా వాడుకుంటోందని ఆరోపించారు. జమ్మూకశ్మీర్ ఎన్నికల్లో భాగంగా ఇక్కడి నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో శనివారం ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా మోదీ, అమిత్ షాపై విరుచుకుపడ్డారు. జమ్మూకశ్మీర్ పట్ల కాంగ్రెస్‌కు స్పష్టమైన విధానం ఉందని ప్రియాంక గాంధీ అన్నారు. తమ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని చెప్పారు. దర్బార్ సంప్రదాయాన్ని (సీజన్ వారీగా జమ్మూ, శ్రీనగర్ మధ్య ప్రభుత్వ కార్యాలయాల మార్పిడి) పునరుద్ధరిస్తామని చెప్పారు. జమ్మూకశ్మీర్ పౌరుల హక్కులను కాపాడుతామని, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. తన నాన్నమ్మ ఇందిర గాంధీకి జమ్మూకశ్మీర్‌తో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఆమె హత్య కావడానికి నాలుగైదు రోజుల ముందు కశ్మీర్ అందాలను చూడాలనుకుంటున్నట్లు తమతో పేర్కొన్నారని ప్రియాంక ఈ సందర్భంగా పేర్కొన్నారు. 'మీకు రాష్ట్ర హోదా కావాలంటే తమకు ఓటేయండని అమిత్‌షా అడుగుతున్నారు. వాస్తవానికి రాష్ట్ర హోదా తీసుకున్నదే వారు. ఇదెలా ఉందంటే.. టీవీ ఎత్తుకెళ్లిన వారే 'టీవీ కావాలంటే నన్ను అడగండి' అన్నట్లు ఉంది' అని ప్రియాంక గాంధీ ఎద్దేవాచేశారు. జమ్మూకశ్మీర్‌పై ప్రధాని మోదీకి ఏమాత్రం ప్రేమ లేదని, వారి సమస్యలు ఆయనకు పట్టవని విమర్శించారు. తమ రాజకీయ చదరంగంలో జమ్మూకశ్మీర్ అనేది ఒక పావు మాత్రమేనని విమర్శిచారు. దేశవ్యాప్తంగా భావోద్వేగాలను రెచ్చగొట్టడానికి జమ్మూకశ్మీర్ అంశాన్ని వాడుకుంటున్నారని విమర్శించారు.

# కాంగ్రెస్‌లో బిసిలకు పెద్దపీట

### - త్వరలోనే కార్యవర్గం కూర్పుపై చర్చిస్తా: టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్ 28:** భవిష్యత్‌లో బీసీలకే ఎక్కువ సీట్లు ఇస్తామని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. గాంధీభవన్‌లో మీడియా ప్రతినిధులతో మహేష్ కుమార్ గౌడ్ చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలోనే టీపీసీసీ కార్యకర్గ విస్తరణ చేపడతామని.. డీసీసీ బాధ్యతలు ఎమ్మెల్యేలకు ఇవ్వాలనే ప్రతిపాదన ఉందని వెల్లడించారు. పీసీసీ కార్యకర్గ విస్తరణపై త్వరలోనే ఏఐసీసీ పెద్దలను కలుస్తామని పేర్కొన్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేల చేరికలతో స్థానిక కాంగ్రెస్ నేతలు ఇబ్బంది పడుతున్నది వాస్తవమేనని.. కొత్త పాత నేతల మధ్య సమన్వయం కోసం ప్రయత్నిస్తు న్నామని చెప్పారు. మల్లన్న సాగర్ బాధితులకు న్యాయం చేయాలన్న బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు మల్లన్న సాగర్ బాధితుల కన్నీళ్లు హరీష్ రావుకు కనిపించలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మల్లన్న సాగర్ నిర్వాసితులను పరామర్శించేందుకు మేము వెళ్తే మమ్మల్ని పోలీసులు అరెస్ట్ చేయలేదా అని నిలదీశారు. మల్లన్న సాగర్ బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివిధాలా న్యాయం చేస్తోందన్నారు. హైడ్రా, మూసీ అభివృద్ధితో సామాన్యులకు కొంత ఇబ్బందైనా.. హైదరాబాద్ మొత్తానికి లాభం జరుగుతుందని స్పష్టం చేశారు.

## స్థానిక సమస్యలపై పోరాటం చేయండి: జేపీ నడ్డా



**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్ 28:** 15 రోజుల్లో నిర్దేశించుకున్న సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని పూర్తి చేయాలని భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.బేగంపేట హరిత ప్లాజాలో జరిగిన భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి నడ్డా ముఖ్యఅథిగా హాజరయ్యారు. పార్టీ సభ్యత్వ నమోదుపై దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు తిరుగుతున్న ఆయన.. ఇవాళ పాట్నా నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేట చేరుకున్నారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, పోటీ చేసిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు రాష్ట్ర పదాధికారులతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న పార్టీ సభ్యత్వ నమోదుపై ఆరా తీశారు.తెలంగాణలో 50లక్షల సభ్యత్వ నమోదు లక్ష్యంగా పెట్టుకోగా.. లక్ష్యానికి మించి చేయాలని దిశానిర్దేశం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రం నుంచి 77 లక్షల ఓట్లు, 8 ఎంపీ సీట్లు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. 77లక్షల ఓట్లు వచ్చినప్పుడు 50 లక్షల సభ్యత్వం అంత కష్టమేమీ కాదని.. అన్ని వర్గాలను కలిసి సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. అత్యధిక సభ్యత్వం నమోదు చేయించిన వారికే పదవులు దక్కుతాయని స్పష్టం చేశారు. సభ్యత్వ నమోదుతో పాటు స్థానిక సమస్యలపై పోరాటం చేయాలని దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం తీసుకోవాల్సిన అంశాలపై జేపీ నడ్డా ఆరా తీసినట్టు సమాచారం.

తెలంగాణవీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

తెలంగాణవీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
ఆదివారం 29 సెప్టెంబర్ 2024
జనరల్


# పశువుల లోడ్‌తో వెళ్తున్న డీసీఎం బోల్తా



**తెలంగాణవీణ/జనగామ, సెప్టెంబర్ 28:** పశువుల లోడుతో వెళ్తున్న డిసిఎం వ్యాను బోల్తాపడిన సంఘటన జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో శనివారం రోజున ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంవావిలాల శివారులో పశువుల లోడుతో వెళ్తున్న డిసిఎం వ్యాన్ అదుపు తప్పి బోల్తాపడిన ఘటన లో 16 ఆవులు మృతి చెందాయి. కొన్ని ఆవులు తీవ్రంగా గాయపడ్డాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి సహాయక చర్యలు చేపట్టారు. డిసిఎంను అతివేగంగా నడపడంతోనే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. హైదరాబాద్ నుంచి మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. డ్రైవర్ నిద్ర మత్తులోకి జారుకోవడంతో ఈ ప్రమాదం జరిగిందా లేదా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# గాంధీభవన్ వద్ద హై సెక్యూరిటీ



**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్ 28:** హైడ్రా బాధితులు దాడి చేస్తారన్న అనుమానంతో గాంధీభవన్ వద్ద శనివారం రోజున హై సెక్యూరిటీ ఏర్పాటు చేశారు.హైడ్రా బాధితుల భయంతోనే గాంధీ భవన్ వద్ద హై సెక్యూరిటీ ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది. గాంధీభవన్ చుట్టూ భారీగా మోహరించిన పోలీసులు ఎవరినీ లోపలికి రానివ్వడం లేదు.మూసీ పరీవాహక ప్రాంతాల్లో ఇళ్లు వ్యాపార సంస్థలు కోల్పోయిన బాధితులు గాంధీభవన్ ముట్టడికి పిలుపునిచ్చారు. మూసి పరివాహక ప్రాంతా ల్లోని ఎఫ్టీఎల్ బఫర్ జోన్ పరిధిలో ఇళ్ళను హైడ్రా కూల్చుతోంది. కూల్చివేత లను నిరసిస్తూ గాంధీభవన్ ముట్టడికి మూసి పరివాహక బాధితులు పిలుపునిచ్చారు. హైడ్రా బాధితులు దాడి చేస్తారేమో అనే అనుమానంతో గాంధీ భవన్ వద్ద హై సెక్యూరిటీ నెలకొన్నట్లు సమాచారం.

# నగల కోసం మహిళా దారుణ హత్య



**తెలంగాణవీణ/రంగారెడ్డి జిల్లా: సెప్టెంబర్28:** ఓ మహిళ మృత దేహం మూటలో కట్టి రోడ్డుపై పడేసిన ఘటన రంగారెడ్డి జిల్లాలో కలకలం రేపు తుంది. శనివారం రోజున ఉదయం తెల్లవారు జామున బయ టకు వచ్చిన స్థానికులు ఒక్కసారిగా భయాందోళన చెందారు. కాలనీలో ఒక మూట కనిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస కాలనీకి చేరుకు న్నారు. మూట ఉండటం చూసి క్లూటీంకు రప్పించారు. మూటను తీసి చూడగా పోలీసులకు మహిళా మృత దేహం కనిపించింది. మూటలో ఓ మహిళ మృతదేహం ఉండటం, మహిళ ముక్కు, చెవులు కోసేసి బంగారు ఆభర ణాలు చోరీ చేశారని గుర్తించారు. కమ్మలను తీసుకునేందుకు చెవులు కత్తిరించి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. ఎక్కడో హత్య చేసి, మూట లో కట్టి అర్ధరాత్రి కాలనీలో పడేసి వెళ్లిన ఆనవాళ్ళు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులతో పాటు క్లూస్ టీమ్ ఆధారాలు కోసం ప్రయత్నిస్తున్నారు.

# రంగారెడ్డి జిల్లాలో ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య?



**తెలంగాణవీణ/హైదరాబాద్: సెప్టెంబర్ 28:** కొంగర కలాన్‌లోని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న ఏ ఆర్ కానిస్టేబుల్ తుపాకీతో కాల్చుకుని సూసైడ్ చేసుకున్నాడు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం నియోజకవర్గంలోని మంచాల గ్రామానికి చెందిన దూసరి బాలకృష్ణ రాచ కొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏఆర్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తు న్నాడు. కొంతకాలంగా కలెక్టరేట్‌లో డ్యూటీ చేస్తున్నాడు. అయితే శుక్రవారం రాత్రి బాత్రూం గదిలోకి వెళ్లి తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు తెలుస్తుంది.ఆత్మహత్య ఘటనపై పోలీసులు ఆరా తీస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

# హైడ్రా బాధితుల తరఫున రేవంత్ సర్కార్‌తో కొట్లాడుతాం: బీఆర్ఎస్..!!



**తెలంగాణవీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 28:** కూల్చివేతల పేరుతో బుల్డోజర్లు వస్తే వాటికంటే ముందు తాము వస్తామని భరోసా ఇస్తోంది బీఆర్ఎస్. శనివారం మధ్యాహ్నం తెలంగాణ భవన్‌లో మూసీ సుందరీకరణ బాధితులతో ఆ పార్టీ నేతలు సమావేశం అయ్యారు.ఈ భేటీలో పలువురు కూల్చివేతలతో తమకు జరుగుతున్న నష్టం గురించి కంటతడి పెట్టుకున్నారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి ఇల్లు చెరువులో ఉంది. బాధితుల వద్దకు బుల్డోజర్లు వెళ్తే వాటికంటే ముందు మేము వస్తాం. ఈ ప్రభుత్వంతో మీ తరఫున మేం కొట్లాడుతాం. అధైర్యపడొద్దు అని బీఆర్ఎస్ నేతలు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో హరీష్‌రావు, సబితా ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ భవన్‌కు వస్తున్న హైడ్రా బాధితులకు అండగా నిలవాలని పార్టీ నాయకులకు, శ్రేణులకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. గత రెండ్రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్న ఆయన ఇవాళ తెలంగాణ భవన్‌కు వెళ్లలేకపోయారు. ఈ నేపథ్యంలో ఆయన ఎక్స్ ఖాతాలో ఓ సందేశం ఉంచారు. హైడ్రా బాధితులకు అండగా పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ ఎమ్మెల్యేలు, పార్టీ న్యాయ విభాగం అండగా ఉంటుందని తెలిపారు.ఇక హైడ్రా బాధితుల కోసం బీఆర్ఎస్ క్షేత్రస్థాయి పర్యటనకు సిద్ధమైంది. ఆదివారం ఉదయం బాధితుల వద్దకే బీఆర్ఎస్ బృందం వెళ్లనుందని సమాచారం. ఈ బృందంలో కేటీఆర్, హరీష్‌రావుతో పాటు నగర ఎమ్మెల్యేలు, మాజీమంత్రులు ఉండనున్నారు. బండ్లగూడ జాగీర్, హైదర్ షా కోట్,గంధం గూడలో పర్యటించి పలువురు అపార్ట్మెంట్లు, విల్లాల వాసులతో సమావేశం కానున్నారు..

---

# పాఠశాలల పర్యవేక్షణ రాష్ట్రానికే తలమానికం..డి.ఇ.ఓ



**తెలంగాణవీణ/పెద్దపల్లి,సెప్టెంబర్-28:**జిల్లాలో గత నాలుగు వారాలుగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖాధికారి సి.హెచ్.వి.ఎస్ జనార్ధన్ పర్యవేక్షణలో మండల ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్,ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు,కె.జి.బి.వి,ఆదర్శ పాఠశాలలు, టి.ఎస్.ఆర్. ఇ.ఐ.ఎస్,యు.ఆర్.ఎస్ మొదలైన 534 పాఠశాలలను గూగుల్ ఫారం ద్వారా ప్రతి రోజు సుమారు 2300 బోధన,బోధనేతర సిబ్బందిని పర్యవేక్షిస్తూ సంక్షిప్తంగా నివేదిక రూపంలో జిల్లా పాలనాధికారికి సమర్పిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు.పాఠశాల సిబ్బంది అనుపస్థితి, ఆలస్యంగా వస్తున్న వారి వివరాలను ఈ నివేదికలో నిక్షిప్తం చేసినట్టు పేర్కొన్నారు.ఈ విధానం ద్వారా సెలవులో ఉన్న సిబ్బంది మినహా మిగతా వారందరూ ప్రార్ధనా సమయానికి హాజరై దాదాపు 30వేల మంది విద్యార్థులకు గుణాత్మక విద్యనందించడంలో ఎంతో దోహదపడుతుందని అన్నారు. పాఠశాల సిబ్బంది ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే నిబంధనల మేరకు (సి.సి.ఆర్ ప్రకారం)తగు చర్యలు గైకొననున్నట్టు డి.ఇ.ఓ ఒక ప్రకటనలో తెలిపారు.

# మున్సిపల్ అభివృద్ధిపై సమీక్ష: కలెక్టర్



**తెలంగాణవీణ/పెద్దపల్లి:**జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి పట్టణ మున్సిపల్ అభివృద్ధి పై మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో పెండింగ్ ఉన్నటువంటి టియుఎఫ్ఐడీసీ పనులు త్వరగా పూర్తి చేయాలని పర్మిషన్ లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్ట రాదని ఇంటి పనులు సకాలంలో చెల్లించే చర్యలు తీసుకోవాలని అలాగే కమర్షియల్ ఉన్నటువంటి వాటిని గుర్తించి రివిజన్ చేసి టాక్స్ పెంపుదల రెండు నెలల్లో పూర్తి చేయాలని ప్రతి వార్డుల్లో శానిటేషన్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పట్టణంలో ఉన్నటువంటి దుకాణ యజమానులు ప్రతి ఒక్కరు ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని,నర్సరీలపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ ఆదాయం పెంపుదల కొరకు కొద్దిగా దృష్టి సారించాలని అన్నారు. అనంతరం గౌరెడ్డి పెట్ దగ్గరలోని మున్సిపల్ డంపింగ్ యార్డ్, వ్యవసాయ మార్కెట్ లోని నిర్మాణంలో ఉన్న వెజ్ , నాన్ వెజ్ మోడ్రన్ మార్కెట్ మరియు ఎస్సీ బాలికల హాస్టల్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఏఈ సతీష్,టిపిఎస్ వినయ్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాణ ప్రదాత ఈ రక్త దాత



**తెలంగాణవీణ/సుల్తానాబాద్ సెప్టెంబర్28:** డెంగ్యూ తో బాధపడుతున్న రోగికి సరైన సమయంలో రక్త కణాలను అందించి గాలిపెల్లి కుమార్ 51 వ సారి రక్త కణాలను ఇచ్చి మరొకసారి సామాజిక సంపన్న సేవకుడని నిరూపించుకున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే సుల్తానాబాద్ పూసల గ్రామానికి చెందిన ప్రశాంత్ డెంగ్యూ జ్వరంతో గత కొద్దిరోజులుగా కరీంనగర్ ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. రక్త కణాలు ఒక్కసారిగా పదివేలకు తగ్గడం తో సుల్తానా బాద్ కి చెందిన సామాజిక కార్యకర్త తుమ్మరాజు ద్వారా విషయాన్ని చేరవేయగా అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో హాస్పిటల్ కి విచ్చేసి ఎంజీఆర్ బ్లడ్ బ్యాంక్ లో తన రక్త కణాలను అందించి ప్రాణాలను కాపాడాడు. ఈ విషయమై ప్రశాంత్ కుటుంబ సభ్యులు డాక్టర్లు పురుమళ్ళ శ్రీనివాస్ గాలిపెల్లి కుమార్ గారిని అభినందించారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ ఎదుటి మనిషికి సహకరించాలనే ఆలోచన విధానం ఎంతో గొప్పదని, అందరూ కూడా ఎవరిని కించపరచకుండా ఒకరికొకరు సహాయపడుతూ జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలని తెలిపారు.

# పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు....



**తెలంగాణవీణ/పెద్దపల్లి,సెప్టెంబర్-28:** అంతర్జాతీయ రేబిస్ దినోత్సవం సందర్భంగా శనివారం ప్రాంతీయ పశు వైద్యశాల పెద్దపెల్లి నందు పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబీస్ టీకాలు వేయడం జరిగినది. అంతేకాకుండా జిల్లాలోని పశువైద్యశాలలందు కుక్కలకు రేబిస్ టీకాలు వేయడంతో పాటు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సరస్వతి శిశు మందిర్ పెద్దపల్లి పాఠశాల పిల్లలకు రేబిస్ వ్యాధి గురించి అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి డా. శంకర్, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి. డా. ప్రమోద్ కుమార్, సహాయ సంచాలకులు. డా. వేణుగోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు దడ పుట్టించనున్న ధరలు



**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్ 28:** తెలంగాణ రాష్ట్రంలో పండగ ముందు నిత్యవసర ధరలు ఆకాశానికి అంటనున్నాయి. రోజు రోజుకు నూనెలు, బియ్యం,కూరగాయల, ధరలు రోజురోజుకు పోటీ పడుతున్నాయి.తెలుగు రాష్ట్రాలలో ఘనంగా జరుపుకునే బతుకమ్మ పండుగ పది రోజుల్లోనే మొదలుకానుంది.ఈ పండుగ సమయంలో ధరల పెరుగుదల మధ్యత రగతి కుటుంబాల్లో ఆందోళన నెలకొంది.రోజు రోజుకు నిత్యవసర, అత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోతుంటే ఏం చేయాలనో అర్థంకాని పరిస్థితుల్లో ఉన్నారు ప్రజలు. దసరా, దీపావళి వంటి పండగలు వస్తే ఇళ్లకు చుట్టాలు వస్తారు. ఈ పండగల వేళ కాస్త ఎక్కువ గా డబ్బు ఖర్చు చేయాల్సి ఉంటుంది. పిండివంటలు, అందరు కలిసి భోజనాలు చేస్తుంటారు. కానీ సామాన్యుల ఆనందాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆవిరి చేస్తు న్నాయి. పెరిగిపోతున్న ధరలను అదుపు చేయడం లేదు. పైగా మరింత ధరలు పెంచుతూ సామాన్యులకు వెన్నుపోటు పొడుస్తున్నాయి. ఈ మధ్యే నూనెల ధరలు భారీగా పెరిగాయి. సరిగ్గా పండగల సమయం చూసి కేంద్రం సామాన్యులకు షాకిచ్చింది. అప్పటికే ఉల్లిధరలు కూడా పెరిగాయి. ఇప్పుడు ఏ వస్తువులు తక్కువ ధరకు ఉన్నాయా అని వెతుక్కొ వల్సిన పరిస్థితి ఎదురైంది. సామాన్య, పేద ప్రజలు పండగ చేసుకోవాలన్న ఆసక్తి కూడా తగ్గిపోయింది. చేతిలో డబ్బు ఉన్నప్పుడే పండగ ఆనందం. పామా యిల్, సన్ ఫ్లవర్ ధరలు లీటర్ 20 రూపాయలకు పైగా పెరిగిపోయాయి. వేరుశనగ కూడా ఏకంగా 160 రూపాయలు దాటింది. రైస్ బ్రాన్ ఆయిల్ రూ. 120కి చేరుకుంది.

# నేటి మాలల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి



**తెలంగాణవీణ/మంథని:**ఎన్టిపిసి లక్ష్మి నరసింహ గార్డెన్ లో ఆదివారం నిర్వహించనున్న మాలల ఆత్మీయ సమ్మేళనంలో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పెద్దపల్లి టీం జిల్లా ఉపాధ్యక్షులు నూకల శంకర్,మాల మహానాడు సంఘం నాయకులు నూకల.బానయ్య, ఎరుకల. రమేష్ లు కోరారు.శనివారం మంథనిలో జరిగిన సమావేశంలో వారు వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు . మాలలందరూ విచ్చిన్నమయ్యారని అపోహలో ఉన్న కొన్ని వర్గాల పెద్దలు ఉన్నారని, వారికి కనువిప్పు కలిగించాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల బద్దం డేనియల్ ఆధ్వర్యంలో ఈ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం.వంశి, ఎమ్మెల్యేలుగడ్డంవివేక్, కె.ఆర్ నాగరాజు, మల్లెపల్లి లక్ష్మయ్య, గోపీనాథ్,రవీందర్, డిగంబర్ కాంబ్లి,మామిడి నారాయణ,ముఖ్య అతిథులుగా హాజరవుతారని వారు పేర్కొన్నారు.నేడు జరిగే ఆత్మీయ సమ్మేళనానికి మాల జాతి బిడ్డలందరూ అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. సమావేశంలో నారమళ్ళ లక్ష్మణ్,ఎరుకల వెంకన్న, బొడ్డేళ్లరవి,ఎడ్ల కిష్టయ్య, ఎరుకల పోశం,జంజర్ల రాజు,నారమళ్ళ నరేష్, దాసరి.గట్టయ్య,జంజర్ల. సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇదేనా ప్రజలు కోరుకున్న తెలంగాణ మేము నాయకులం అనుకునే అందరు సిగ్గుతో తలగించుకొనే ఘటన ప్రభుత్వంపై సీరియస్ అయిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**తెలంగాణవీణ/మెదక్ జిల్లా, సెప్టెంబర్ 28:** హవేలి ఘనపూర్ లో అధ్వాన స్థితిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల నిర్వహణ. టాయిలెట్ వెళ్ళాలి అంటే అమ్మాయిలే గొడగా మారి వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంటే ఈ నాయకులు ఎం పనికి మనం ఉన్నట్టు అని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ప్రభుత్వంపై చురుకులు వేసారు. అధికారంలో ఉన్నప్పుడు మాత్రం ఇంత పొడుగు అంత పొడుగు చేసినం అని డైలాగులు కొడుతూ ఉంటారు.ప్రభుత్వ పాఠశాలలో బాత్రూంలు కట్టియ్యలేని ప్రభుత్వాలు ఉంటే ఎంత లేకుంటే ఎంత గత పాలకుడు కెసిఆర్ ఏమో బంగారు తెలంగాణ చేసిన అని ఏతులు కొట్టి పోయిండు.ఇప్పటి పాలకులు ఏమో ఫ్యూచర్ సిటీ అంటూ ఉద్దెర డైలాగులు ఊదర గొడుతున్నారు.ఇదే సిట్యువేషన్ లో ముఖ్యమంత్రి,మంత్రుల,ఎమ్మెల్యేల,ఎంపీల పిల్లలు ఉంటే తెలుస్తుండే ఆ బాధ ఎలా ఉంటుందో ప్రజలు కడుతున్న లక్షల కోట్ల పన్నులు ఎటు పోతున్నాయి. తీన్మార్ మల్లన్న ప్రభుత్వంపై మండిపడ్డారు ..



# భగత్ సింగ్ స్ఫూర్తితో యువతరం ఉద్యమించాలి

- భగత్ సింగ్ ఆశయ సాధన కై ఉద్యమిద్దాం
- పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్



**తెలంగాణవీణ/కురవి, సెప్టెంబర్28:** పిడిఎస్యు ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండ గ్రామంలో స్వతంత్ర పోరాట యోధుడు భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ మాట్లాడుతూ.. సుదీర్ఘంగా రెండు వందల సంవత్సరాలు పరిపాలించిన బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడ లాడించిన షహీద్ భగత్ సింగ్ జయంతి వేడుకలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని అన్నారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. భరతమాత దాస్య సుంకాలు విముక్తి కోసం. అతి చిన్న వయసులోనే పోరాట బాట పట్టి 23 సంవత్సర కాలంలోనే ఉరికామాన్ని ఎక్కిన ముద్దాడిన చరిత్ర ఉన్న నాయకుడు భగత్ సింగ్ అని అన్నారు. దేశ స్వతంత్రం కోసం తన ప్రాణాన్ని సైతం లెక్క చేయలేదని. భారతదేశ మీద ఎంత ప్రేమ ఉన్నదో భగత్ సింగ్ ని స్ఫూర్తిగంగ తీసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు భగత్ సింగ్ జయంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. మన హక్కులు మన సమస్యలు పరిష్కరించుకోవాలంటే పోరుబాట పట్టాలని భగత్ సింగ్ ని స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమం నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# పండగ వచ్చే చెల్లెలా పాట విడుదల



**తెలంగాణవీణ/కరీంనగర్ జిల్లా:** ఈరోజు కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో కే ఎస్ ఆర్ ప్రొడక్షన్ బ్యానర్ లో నిర్మించిన పండగచ్చే చెల్లెలా పాటను కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మికిరణ్,ఆర్ డి ఓ మహేశ్వర్, కరీంనగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ల చేతుల మీదుగా పండగ వచ్చే చెల్లెలా అనే పాటను విడుదల చేయడం జరిగింది. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండగ మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండగని అదనపు కలెక్టర్ లక్ష్మికిరణ్ పిలుపునిచ్చారు , ప్రజలందరూ ఈ పాటను చూసి విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు. ఈ పాట కళాకారులు , ప్రొడక్షన్ , నిర్మాత , ఫోటోగ్రఫీ , ఎడిటింగ్ అన్నియు కరీంనగర్ జిల్లా పరిసర ప్రాంతంలోనే దీనిని పూర్తి చేయడం జరిగిందని తెలియ చేసారుఈ పాట నిర్మాణానికి(కాసం శైలజా రెడ్డి)కాస్టింగ్ డిజైనర్ గా వర్షిణి , శైలజ రెడ్డి , సాదేష్ రెడ్డిరచయిత/ దర్శకత్వం – సంజీవ్ కుమార్సినిమాటోగ్రఫి – చిక్కి సురేష్ , ప్రేమ్ సాయికొరియోగ్రఫీ – సాండి ప్రొడక్షన్ మేనేజర్ – కాసం రవీందర్ రెడ్డి మొదలైన వారు పనిచేసారు.

# పోలీస్ అమరుల త్యాగాలు మరువలేనిది: చొప్పదండి సీఐ.ప్రకాష్ గౌడ్



**తెలంగాణవీణ/ రామడుగు/ సెప్టెంబర్ 28 :** చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాలలో చొప్పదండి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ అమరుల త్యాగాలు అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులను ప్రశంస పత్రాలను అందజేసి మాట్లాడారు 1959లో చైనా భారత్సరిహద్దుల్లో జరిగిన కాల్పుల్లో మన భారత దేశ ఆర్మీ జవాన్లు 20 మంది మృతి చెందారని వారి జ్ఞాపకార్థం అప్పటినుండి దేశవ్యాప్తంగా అమరవీరుల వారోత్సవాలను జరుపుకుంటున్నామని అన్నారు పోలీసుల పనితీరు దేశ రక్షణ సమాజంలో పోలీసుల పాత్ర ఏమిటనే విషయము విద్యార్థి దశలో వారికి అర్థం కావాలనే ఆలోచనతో వ్యాసరచన పోటీలను తమ చొప్పదండి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు పోలీసులు 24 గంటలు విధులను నిర్వర్తిస్తారని గుర్తు చేశారు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల సాధన కోసం చట్టాన్ని పరిరక్షించడం కోసం పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు పోలీసులు లేని సమాజాన్ని మనము ఊహించుకోలేమని విద్యార్థులకు సూచించారు ప్రతి విద్యార్థి చట్టాన్ని పరిరక్షించడం కోసం వారి వంతు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు విజేతలకు ప్రశంస పత్రాలను అందజేసి వారిని ప్రత్యేకంగా అభినందించారు విద్యార్థి దశ నుంచే నిర్దేశిత లక్ష్యాలను ఏర్పరచుకొని తల్లిదండ్రుల ఉపాధ్యాయుల కలలను నెరవేర్చాలని సూచించారుఎస్సై గొల్లపల్లి అనూష ప్రిన్సిపల్ ఎల్ స్వాతి వైస్ ప్రిన్సిపల్ పద్మజ దీప్తి గురుకుల సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శ



**తెలంగాణవీణ/చిట్యాల, సెప్టెంబర్ 28:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని ఇటీవల చనిపోయిన తిర్మలాపూర్ గ్రామానికి చెందిన తోట ఎల్లయ్య జడల పేట గ్రామానికి చెందిన గొర్రె రాజయ్య నైన్ పాక గ్రామానికి చెందిన నాగుల శంకరయ్య కంచర్ల చంద్రయ్య కుటుంబాలను పరామర్శించిన చిట్యాల మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ మండల నాయకులు శ్రీనివాస్ నాయక్ మాజీ ఎంపీటీసీ పిట్ట సురేష్ నల్ల దేవేందర్ రెడ్డి మిన్నపురం రమేష్ గొర్రె మల్లేష్ సాంబయ్యలు ఉన్నారు

# రెండు దశల తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి

- తెలంగాణ ఉద్యమకారుల(ఏజిటేటర్స్) సమితి(టియుఎస్) డిమాండ్
- జవహర్ నగర్లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వెల్లడి
- పాల్గొన్న వివిధ ప్రజాసంఘాలకు చెందిన నేతలు, ఉద్యమ కారులు



**తెలంగాణవీణ/జవహర్ నగర్, సెప్టెంబర్ 28:** తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యమకారుల సమితి(టియుఎస్) ఉద్యమ కారులు మరియు ప్రజాసంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. భహుజన సత్త నాయకుడు, టియుఎస్ నేత బండకింది సింగరాయ గౌడ్ అధ్యక్షతన 2024, సెప్టెంబర్–28, శనివారం రోజు మేడ్చల్, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్, బాలాజీనగర్ లోని ఎస్సీ దళిత సంక్షేమ భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం కోసం తొలి దశలో 369 మంది, మలి దశలో సుమారు 1200 మంది అమరులైనారనని, ఇంకా 400 మంది ఆచూకి తెలియలేదని అన్నారు. గత ప్రభుత్వం ఉద్యమకారులను, కళాకారులను బాగా వాడుకొని, అతి ఘోరంగా వారిని త్రొక్కివేశారని వెల్లడించారు. 600 మంది ఉద్యమకారులకు కొన్ని సదుపాయాలు కల్పించి, మిగతా 600 మందిని గాలికి వదిలేశారని ఆరోపించారు. అందుకే ఉద్యమకారులు శ్రమించి బిఆర్ఎస్ ను ఓడగొట్టడానికి కీలకపాత్ర పోషించారని స్పష్టం చేశారు. ఆర్థిక భారం పడకుండా పరిష్కరించే సమస్యలలోఉద్యమకారులను, కళాకారులను గుర్తించి, వారికి తామ్ర పత్రాలు అధికారికంగా అందజేయాలని, ఉద్యమకారుల బోర్డును విస్తృత ప్రాతిపదికన అధికారికంగా ఏర్పాటు చేయాలని, ఉచిత బస్ పాసులు (భార్యాభర్తలకు) ఇవ్వాలని, ప్రభుత్వం ప్రకటించే పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ఉద్యమకారుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని భర్తీల్లో 2% రిజర్వేషన్ కల్పించాలని అదేవిధంగా ఆర్థిక భారం పడే సమస్యలలో ఇస్తామన్న 250 గజాల ఇంటి స్థలాల్లో 4 గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలని, ఇతర రాష్ట్రాల్లో ఉద్యమకారులకు ఇస్తున్న విధంగా రూ.30,000/– గౌరవ వేతనాన్ని, పెన్షన్గా ప్రతి నెల ఇవ్వాలని,అమరవీరుల స్మృతి వనం 100 ఎకరాలలో ఏర్పాటు చేయాలని,ఉద్యమకారులకు ఆరోగ్య భీమా 20 లక్షల వరకు ఇవ్వాలని ఉద్యమకారులు ఏదైనా వ్యాపారం / వృత్తి చేసుకోవడానికి 1 కోటి రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని తధితుర డిమాండ్లతో పాటు స్థానిక ఉద్యమకారులు, ప్రజాసంఘాల నేతలు ప్రతిపాదించిన కొన్ని ప్రజలకు సంబందించిన మౌలిక సమస్యలు, తప్పుడు కేసులపై వెల్లడించిన న్యాయమైన, ప్రజాస్వామికమైన డిమాండ్లను టియుఎస్ నేత కళ్ళెపు చంద్రన్న ప్రకటించారు. భవిష్యత్తులో వీటి సాధనకు సమిష్టిగా ఉద్యమించే క్రమంలో టియుఎస్ కు సహకారం ఉండాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, జి.యాదగిరి, మోత్కూరు మల్లేష్, ఉద్యమ కళాకారుల వేదిక డోలక్ యాదగిరి, ఏ.యాదగిరి తధితరులు ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఉద్యమకారుల కృషి వెలకట్టలేనిదని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు 250 గజాల ఇంటిస్థలం ఇస్తామన్నారని, ఇది హర్షించదగిన విషయమే నని అన్నారు. కాని ఇల్లు నిర్మించుకునే స్థితిలో ఏ ఉద్యమకారుడు లేదని, ఉద్యమంలో శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా, ఉద్యోగపరంగా ఎంతో నష్టపోయారని పేర్కొన్నారు ఉద్యమకారులకు ఈ క్రింది సమస్యలు వెంటాడి వేదిస్తునావని, పై వాటిని అధికారంలో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పరిష్కరించగలరని సూచించారు. **ప్రజాస్వామిక తెలంగాణ ద్వారానే సాధ్యం:** ఈపై సమావేశంలో పాల్గొన్న పిడిఎం చంద్రమౌళి, పికెఎం జాన్, సిఎంఎస్ అల్లూరి సావిత్రి ప్రసంగిస్తూ టియుఎస్ ప్రతిపాదించిన డిమాండ్లు పరిష్కారం కావాలంటే? ప్రజాస్వామిక తెలంగాణ కోసం పోరాటానికి సిద్దంగా ఉంటేనే తమ సంఘాల నుండి పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. టివిఐవి మబ్బుబాలు, ఐపిఓడబ్ల్యూ పి.సునిత, పెల్లూరి సీతక్క, జి.ఉపేంద్ర, అభ్యుదయ, కవి, కళాకారుడు ఎస్.కె.మీరా, ఇఫ్టూ శివబాబు, ఇఫ్టూ శ్రామిక స్పందన షేక్ షావలి, బీఎస్పీ యాకస్వామి, బీసినేత వడ్డెర నర్సన్న, ఏ.ఆశయ్య, పాత్రికేయ మిత్రులు విష్ణు, కొన్నే వేణు తధితురులు ఈపై రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు.

# భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు

**తెలంగాణవీణ/చిట్యాల, సెప్టెంబర్ 28:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ 1907 సెప్టెంబర్ 28వ తేదీన పంజాబ్ రాష్ట్రంలోని భంగా గ్రామంలో భగత్ సింగ్ జన్మించారు యుక్త వయసులోనే స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నాడు 1926 సంవత్సరంలో నౌ జవాన్ భారత్ సభను స్థాపించి ఇంకివిలాబ్ జిందాబాద్ అనే నినాదంతో యువకులలో విప్లవ భావాలను రేకెత్తించాడు. జెపి స్కండర్ అనే ఆంగ్లేయ పోలీస్ ఆఫీసరును కాల్చి చంపాడు అందుకు జైలుకు వెళ్లాడు ఈ విధంగా తన జీవితాన్ని స్వాతంత్రం కోసం అర్పించాడు ఈనాటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు కాబట్టి మీరు భగత్ సింగ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని దేశ సేవకు సమాజ సేవకు అంకితమై తల్లిదండ్రులకు సమాజానికి పాఠశాలకు పేరుతేలని కోరారు ఈ సమావేశంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# హిందువులారా కదలి రండి మహా నిరసన కార్యక్రమం విజయవంతం చేయండి

**తెలంగాణవీణ/కరీంనగర్ జిల్లా, సెప్టెంబరు 28:** విశ్వహిందూపరిషద్ (వి హెచ్ పి) – కరినగర్ శాఖ ఆధ్వర్యములో సోమవారం రోజున ఉదయం 11 గంటలనుండి కరినగర్ కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే మహా నిరసన కార్యక్రమంలో మన హిందుబంధువులందరు వర్గ విభేదాలు ప్రక్కన పెట్టి, వయసు తారతమ్యాలు లేకుండా, మహిళలు, యువత, వయోవృద్ధులు, ధార్మికవాదులు, ఆలయ కమిటీలు, పీఠాధిపతులు, ఆశ్రమపెద్దలు, అర్చక పురోహితులు, ధార్మిక సంస్థలు, అందరూ... మన దేవాలయాల పవిత్రతను కాపాడుకోవడానికి, మన ఆచారాలపై జరుగు తున్న దాడులను ఖండించడానికి, మన సంస్కృతి సంప్రాదాయాల గౌరవాన్ని కాపాడుకోవడానికి, మన వి హెచ్ పి ఆధ్వర్యములో జరగబోయే ఈ మహా నిరసన లొ అందరు పాల్గొనాలి మన హిందూ గళం వినిపించాలినేను హిందువుని అని అనుకునే ప్రతి ఒక్కరూ పాల్గొనాలి మనం ఇకనైనా.మౌనం వీడుదాం,మన గళం విప్పుదాం,హైందవ గర్జన చేద్దాం,మన నిరసన తెలుపుదాం,భజనలు చేద్దాం,కీర్తనలు ఆలపిద్దాం...హిందువుల ఐక్యత చాటుదాం నిజమైన క్షేత్రములో, అవసరమైనప్పుడు నిలబడి చూపెట్టాలి, అదే నిజమైన హిందువు యొక్క క్షాత్రవ లక్షణం కావున మనం ఇకనైనా మారాలి మనం సంఘటితం కావాలి. విశ్వహిందూ పరిషత్ కరీంనగర్ శాఖ,ఆర్ ఎస్ ఎస్ బజరంగ్దళ్

# భూ విరాళ దాతలను అభినందించిఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**తెలంగాణవీణ/రామడుగు, సెప్టెంబర్ 28:** రామడుగు మండలంలోని గోలిరామయ్య పల్లె (నునుగొండ పల్లె) గ్రామానికి చెందిన నునుగొండ రామవ్వ లక్ష్మయ్య దంపతులు 20 సంవత్సరాల క్రితం చనిపోయిన తమ చిన్న కుమారుడు నునుగొండ ప్రభాకర్ జ్ఞాపకార్థం పంపకాల్లో ఆయన వంతుగా వచ్చిన కోటి రూపాయలకు పైగా విలువైన 1.06 ఎకరాలను గ్రామ పంచాయతీకి విరాళంగా అందించారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గ్రామ పంచాయతీకి భూమిని విరాళంగా ఇచ్చిన కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఎప్పుడో 20 సంవత్సరాల క్రితం చనిపోయిన తమ కుమారుడిపై మమకారంతో వారి పేరున విరాళం అందించి, వారి కుమారుడి పేరును చిరస్థాయిగా నిలిచిపోయేలా చేసిన వృద్ధ దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా మంచి హృదయం కలవారన్నారు. ఈ కార్యక్రమంలో తాజా సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఉప్పుల అంజనీప్రసాద్, మాజీ ఎంపిపి జవ్వాజి హరీష్, ఎంపీ ఓ శ్రవణ్ కుమార్, కార్యదర్శి అక్షిత తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టుకు ఆర్థికసాయం

## - టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్



**తెలంగాణవీణ/కురవి సెప్టెంబర్28:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన డోర్నకల్ మండలానికి చెందిన జర్నలిస్ట్ సక్రాంను బూర్గుపాడు శివారు దుబ్బతండా కు వెల్లి పరామర్శించి, ఆర్థికసహాయం చేసిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్. టియుడ బ్ల్యూజే (ఐజేయు)కురవి మండలఅద్యక్షుడు గుంటి సురేష్.

# సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి 29న నిర్వహించనున్న ఆత్మీయ సన్మాన కార్యక్రమం




**తెలంగాణవీణ/కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 28:** శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) చైర్మెన్ గా నియమితులైన సందర్భముగా, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి "ఆత్మీయ సన్మానోత్సవ కార్యక్రమన్ని ఉదయం 11గం.లకు స్థలం RBVRR కళ్యాణ మండపం, సీతారాంపూర్, కరీంనగర్ లో నిర్వహించనున్నారు, ఈ కార్యక్రమానికి అధ్యక్షులు మరియు కార్యవర్గం రాజాబహద్దూర్ వెంకటరామారెడ్డి, విజ్ఞాన పరిషత్, రెడ్డి సంక్షేమ సంఘం, ఉమ్మడి జిల్లా రెడ్డి సంక్షేమ సంఘాలు,తదితరులు పాల్గొంటారు.

# శ్రీ ప్రగతి పాఠశాలలో విద్యార్థులకు ఆటవిడుపు ఆహ్లాదం మిమిక్రీ షో




**తెలంగాణవీణ/రామడుగు,సెప్టెంబర్ 28 :** రామడుగు మండలం శ్రీ ప్రగతి పాఠశాలలో శనివారం నాడు విద్యార్థులకు ఆటవిడుపు, ఆహ్లాదం వినోదం కొరకు శ్రీ ప్రగతి పాఠశాల ఆవరణలో మిమిక్రీ మ్యాజిక్ షో, జెపి ఈవెంట్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఎంతో ఆనందంగా రెండు గంటలపాటు వీక్షించి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు చక్కటి అవకాశం ఇచ్చినందుకు జె పీ ఈవెంట్స్ వాళ్ళు మేనేజ్మెంట్ కు ధన్యవాదాలు తెలియజేశారు.



# భగత్ సింగ్ స్ఫూర్తితో విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధనకై ఉద్యమిద్దాం

**- కల్లూరు ధర్మేంద్ర ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**తెలంగాణవీణ/కాప్రా:** భగత్ సింగ్ కలలు గన్న స్వాతంత్ర్య ఫలాలు నేటికీ యువతకు అందకపోవడం బాధాకరమని, భగత్ సింగ్ స్ఫూర్తితో విద్య, వైద్య, ఉపాధి హక్కుల సాధనకై ఉద్యమిద్దామని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర పిలుపునిచ్చారు. షాహీద్ భగత్ సింగ్ 117వ జయంతి ని పురస్కరించుకుని ఎఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ నుండి రామ్ కోఠి లోని భగత్ సింగ్ విగ్రహం వరకు "స్ఫూర్తి ర్యాలీ" నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ ముష్కరులను తరిమికొట్టిన అగ్రగణ్యులలో భగత్ సింగ్ ప్రథముడని వారు అన్నారు. అటువంటి భగత్ సింగ్ ఆశయాలను, స్ఫూర్తిని దేశ యువతకు తెలియపరచకుండా నేటి పాలకులు కుయుక్తులు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్య అనంతరం కలలు గన్న దేశ స్థితిగతులు నేటికి పూర్తిగా మారకపోవడం విచారకరమన్నారు. దేశంలో ఆకలి మంటలతో కోట్లాదిమంది




ప్రజలు అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దేశానికి స్వాతంత్ర్యం అంటే విద్య, వైద్యం, ఉపాధి, స్వేచ్ఛ, సమానత్వం వంటి వసతులను దేశ ప్రజలకు సమానంగా అందించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం అని భగత్ సింగ్ కలలు కన్నారని వారు గుర్తుచేశారు . అదే విధంగా నేడు దేశంలో మతోన్మాద శక్తులు విచ్చలవిడిగా దేశ ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ చర్యలు దేశ ప్రతిష్ఠతకు విఘాతం కలిగిస్తుందని అన్నారు. కులాలు, మతాలకు అతీతంగా దేశ పౌరులు భగత్ సింగ్ అడుగుజాడల్లో నడవాలని వారు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించి, అమలు చేయాలని తద్వారా యువతకు ఖచ్చితత్వ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సాధ్యమని వారు అన్నారు. భగత్ సింగ్ కలలు గన్న అవినీతి లేని నూతన సమ సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఏ ఐ వై ఎఫ్ జాతీయ సమితి పిలుపులో భాగంగా భగత్ సింగ్ ను చదువుదాం కార్యక్రమాన్ని పుస్తక పఠనం ద్వారా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు,కార్యదర్శి ఆర్. బాలకృష్ణ, నెర్లకంటి శ్రీకాంత్, ఎఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, నేతలు కళ్యాణ్, అనీల్ కుమార్, శరత్, శ్రీహరి, భూపతి, కిరణ్, సమీర్, కృతిక్, సమద్, లు పాల్గొన్నారు.

---

# హైడ్రా తమ ఇళ్లను కూలుస్తారనే భయంతోనే బుచ్చమ్మ ఆత్మహత్య: ఎమ్మెల్యే కృష్ణారావు

**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** హైడ్రా కూల్చివేతల్లో, తమ కూతుళ్ళకు ఇచ్చిన ఇళ్లను కూలుస్తురనే మనస్తాపంతో బుచ్చమ్మ అనే మహిళ మృతి చెందిందని అన్నారు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మృతురాలి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించిన ఆయన మాట్లాడుతూ,ఎన్నో సంవత్సరాలుగా నివాసాలు ఉంటూ, నిరుపేదలు కట్టుకున్న ఇండ్లను కూల్చివేయడం, రాత్రి సమయాలలో డ్రోన్ కెమెరాల ద్వారా వీడియోలు తీయడం, ప్రభుత్వానికి సరైన పద్ధతి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్పల్లి నియోజకవర్గంలో హైడ్రా కూల్చివేతలు చేపడుతున్న భయానికే, బుచ్చమ్మ అనే మహిళ ఉరి పెట్టుకొని చనిపోయారని, అదేవిధంగా రాత్రి సమయాలలో డ్రోన్లతో వీడియోలు తీస్తున్నారని, భయభ్రాంతులకు గురవుతున్న రాజీవ్ గాంధీ నగర్ కాలనీవాసులతో కలిసి సమస్యలను తెలుసుకొని, ఎవరు ఆత్మహత్యలు చేసుకోవద్దు అని అండగా నిలబడతానని తెలిపారు, హైడ్రా చేస్తున్న అరాచకాలతో, పేద ప్రజల ప్రాణాలు బలవుతున్నాయని అందులో భాగంగానే బుచ్చమ్మ అనే మహిళ, తన ముగ్గురు బిడ్డలకు పెళ్లిళ్లకు కానుకగా ముగ్గురికి ఇంటి



స్థలాలను కట్నంగా ఇచ్చిందన్నారు. అందులో ఇద్దరి కూతుర్లకు నల్లచెరువు సమీపంలో ఇండ్లు ఏర్పాటు చేసుకున్నారని, వాటి చుట్టుపక్కల ప్రాంతాలలో షెడ్లను కూల్చివేయడంతో పాటు, వారి బిడ్డలు ఉంటున్న ఇండ్లను కూడా ఖాళీ చేయాలని అధికారులు చెప్పారని, ఆ మనస్థాపంతో గత నాలుగు రోజులుగా మనోవేదనకు గురై, శుక్రవారం రోజు ఉరేసుకొని చనిపోయిందని దానికి కారణం తన బిడ్డల ఇండ్లు కూల్చివేస్తే ఎక్కడ రోడ్డు పాలవుతారనే, మనస్థాపంతోనే చనిపోయిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు కనీస వివరాలు తెలుపకుండ , తప్పుడు సమాచారాలను పై అధికారులకు ఇవ్వడం సరైన పద్ధతి కాదని, చనిపోయిన కుటుంబాలకు అండగా నిలబడితే, తమ కుటుంబంలో ఉన్న వారైనా మంచిగా ఉంటారని ఎమ్మెల్యే అన్నారు. రాజీవ్ గాంధీ నగర్ లో డ్రోన్లతో వీడియోలు తీసి రాత్రి సమయాలలో ప్రజలను, భయభ్రాంతులకు గురిచేస్తున్న వారి పైన, కఠిన చర్యలు తీసుకునే విధంగా స్థానిక కార్పొరేటర్ సభిహా గౌసుద్దీన్ ఆధ్వర్యంలో, పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, పగుడాల బాబురావు, మైనార్టీ అధ్యక్షులు గౌసుద్దీన్ మరియు నాయకులు పాల్గొన్నారు.

---

# భగత్ సింగ్ స్ఫూర్తిగా యువత తమ లక్ష్యాలను చేదించాలి: బండి రమేష్

**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** భరతమాత దాస్య శృంఖలాలను తెంచేందుకు, తన ప్రాణాలను తృణప్రాయంగా ఎంచి ఉరికంబం ఎక్కిన గొప్ప ధీరోదాత్తుడు భగత్ సింగ్ అని అన్నారు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ, ఇంచార్జ్ బండి రమేష్, భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకొని, శనివారం బాలనగర్ లోని పార్టీ కార్యాలయంలో ,ఆయన స్థానిక నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ,ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, నేటి యువత భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని ,తమ లక్ష్యాలను నెరవేర్చుకోవాలని సూచించారు, పోరాడితే పోయేది లేదు అంటూ షహిద్ భగత్ సింగ్ చూపిన బాటను యువత అనుసరించాలన్నారు, ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, జ్యోతి, లక్ష్మయ్య, నరసింహ యాదవ్, సుధాకర్, అరుణ్ ,కృష్ణారావు, అనిల్, అస్లాం, భరత్ , రమణ, నరేందర్, క్రిస్టోఫర్, టైగర్ యాదగిరి, అరుణ్, జమీర్ ,ఆయాజ్ ,తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ప్రధాన న్యాయ మూర్తి చేతుల మీదుగా జాతీయ లోక్ అదాలత్ ప్రారంభం...




**తెలంగాణవీణ/కాప్రా:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూ ఢిల్లీ, తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార స్వంస్థ, మల్కాజిగిరిలో శనివారం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి వి. బాల భాస్కర్ రావు జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభించారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోదగిన క్రిమినల్ కేసులు, మోటార్ ప్రమాద కేసులు, గృహ హింస కేసులు, చెక్ బౌన్స్ కేసులు , ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించబడ్డాయి. ఈ జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా 24 బెంచులలో ఇందులో 427 విద్యుత్తు బిల్లుల కేసులు, 29 సివిల్ కేసులు , 142790 అన్నిరకాల క్రిమినల్ కేసులు పరిష్కరించ బడ్డాయి, మరియు 20643 ప్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించారు. జాతీయ లోక్ అదాలత్ లో ఒకటవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఆర్.రఘునాథ్ రెడ్డి , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డి.కిరణ్ కుమార్ న్యాయ మూర్తులు, అసిస్టెంట్ కమిషనేర్ అఫ్ పోలీస్, కుషాయిగూడ మహేష్ , బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అమరేందర్ రెడ్డి , న్యాయ వాదులు, పోలీస్ సిబ్బంది బ్యాంకు ,బిఎస్ఎన్ ఎల్ అధికారులు పాల్గొన్నారు పాల్గొన్నారు.



---

## కాప్రా ప్రెస్ క్లబ్(ప్రింట్ మీడియా) నూతన కమిటీ ఎన్నిక



**తెలంగాణ వీణ/కాప్రా:** కాప్రా ప్రెస్ క్లబ్(ప్రింట్ మీడియా)నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సర్కిల్ పరిధిలోని ప్రింట్ మీడియా జర్నలిస్టులు శనివారం చర్లపల్లి లోని శ్రీకృష్ణ కన్వెన్షన్ సెంటర్లో సమావేశమై కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఉల్లోజు శ్రీనివాసా చారి, ఉపాధ్యక్షులుగా అదిమూలం శ్రీనివాస్, ఎండీ అక్బర్, ప్రధాన కార్యదర్శిగా వేముల శంకర్, కోశాధికారిగా రుద్రగోని నర్సింగ్ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా డి.సురేష్, శ్రీనివాస్ యాదవ్, కార్యనిర్వహక కార్యదర్శులుగా మామిడాల మల్లేష్, కే.నందీశ్వర్ సలహాదారులుగా వడ్లోజు జ్యోతిర్మయాచారి, కీసరి సహాదేవ్ చారి, కడియాల రమేష్, సీర శ్రీనివాస్, విజయ్, శ్రీనివాసరావు, కే.సత్యనారాయణ, కే సి మోహన్, బెలిదే అశోక్ లను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల రాష్ట్ర నాయకులు మోతే వెంకటరెడ్డి, మెరుగు చంద్రమోహన్, ఇతర నాయకులు ఏ.భాస్కర్ రెడ్డి, గడ్డమీది బాలరాజు గౌడ్, లక్కిడి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువత భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి: కుమ్మరి రాజు




**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** భగత్ సింగ్ 117 వ జయంతి ని పురస్కరించుకుని శనివారం వివేకానంద రైసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో మల్కాజిగిరి నియోజకవర్గం, గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీ లో షహీద్ భగత్ సింగ్ జయంతి వేడుకలను నిర్వహించారు. వివేకానంద రైసింగ్ సొసైటీ సభ్యులు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. వివేకానంద రైసింగ్ సొసైటీ అధ్యక్షుడు కుమ్మరి రాజు మాట్లాడుతూ భగత్ సింగ్ భారత దేశానికి స్వాతంత్రం సాధించాలనే పట్టుదలతో కేవలం 24 సంవత్సరాల వయసులోనే దేశం కోసం ప్రాణాలు విడిచిన గొప్ప దేశభక్తుడని కొనియాడారు, నేటి యువత ప్రతి ఒక్కరూ దేశాన్ని ఎలా ప్రేమించాలో తెలుసుకోవాలంటే ప్రతి ఒక్క యువకుడు భగత్ సింగ్ చరిత్ర చదివితే అతనికి దేశం పట్ల ఉన్న దేశభక్తి తెలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో వివేకనంద రైసింగ్ సొసైటీ అధ్యక్షుడు కుమ్మరి రాజు, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రషీద్, సత్యనారాయణ, మహమ్మద్ సమీ, మహేష్ , శాంసన్, తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ రూరల్‌లో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి పర్యటన

**తెలంగాణా వీణ/హైదారాబాద్:** మాజీ ఎమ్మెల్యే మాజీ ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డిగోవర్దన్ శనివారం నిజామాబాద్ రూరల్ మండలం లోనీ వివిధ గ్రామాల్లోసుడిగాలి పర్యటన చేశారు. అనారోగ్యంతో మృతి చెందిన వారి ఇంటికి వెళ్లి కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. జడ్ పీ టి సి బాజిరెడ్డి జగన్, గోపాల్ రెడ్డి. ఎం పి పి ప్రేమ్ కుమార్ మండల పార్టీ అధ్యక్షులు మధుకర్ రావు.తో పాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు బాజిరెడ్డిగోవర్ధన్ తో ఉన్నారు. మల్కా పూర్ ఏ గ్రామంలో టి ఆర్ ఎస్ కార్య కర్త గురు రాజ్ కుటుంబ సభ్యులను. అలాగే మల్కాపూర్ ఎం గ్రామ మాజీ సర్పంచ్ రామా గౌడ్ ఇటీవల మృతి చెందడం తో ఆయన కుటుంబం సభ్యులను పరామర్శించారు. అనంతరం కేశాపూర్ లో ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించారు. వారం లక్ష్మణ్ రావు.కానా పూర్ మోహన్ రాంరెడ్డి ,ఒడ్డే శంకర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీనరసింహస్వామికి లక్ష పుష్పార్చన



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** ఈ రోజు ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని శ్రీ స్వామి వారి ఆలయ ముఖ మండపం నందు వైభవంగా లక్ష పుష్పార్చన నిర్వహించడం జరిగింది.



**కొండ పైన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా 6-00గం౦ఎలకు శ్రీ కళా నర్తన కూచిపూడి డ్యాన్స్ అకాడమీ(%వీ% శ్రీ మేఘన) హైదరాబాద్.వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడినది.**

**- తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**




**ఏకాదశి శనివారం కలిసి రావడంతో భక్తులంతా గిరి ప్రదక్షణ చేశారు ప్రతి శనివారం స్వాతి నక్షత్రం గిరిప్రదక్షిణ చేయడం ఆనవాయితీ భజనలతో భక్తి గీతాలతో నారాయణ మంత్రంతో యాదాద్రి కొండ మారుమరోగిపోయింది ఇలా ప్రతి ఒక్కరు దైవ నామస్మరణతో గిరి ప్రదక్షణ చేయడం ఆరోగ్యదాయకం, ఆనందం, ఆత్మానందం - తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**


## లాడ్జిలపై ఆకస్మిక తనిఖీ...



**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:** యాదగిరిగుట్ట పట్నంలో గల వివిధ లాడ్జిలను రమేష్ యాదగిరిగుట్ట టౌన్ సిఐ మరియు అనిల్ కుమార్ ఎస్సై యాదగిరిగుట్ట లో తమ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనకీలు నిర్వహించారు.తనిఖీ సమయంలో రికార్డులు పరిశీలించడం, బస చేసిన వారి వివరాలు తనిఖీ చేశారు.

## ఇంటి నుండి వెళ్ళిన విద్యార్థిని అదృశ్యం..

**తెలంగాణ వీణ/ఓయూ: ఓయు పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యార్థిని** అదృశం.. ఎస్ఐ వహీద్ తెలిపిన వివరాల ప్రకారం.. హబ్సిగూడ కాకతీయ నగర్ కు చెందిన యాదగిరి కూతురు మచ్చ రావాలి (21) విద్యార్థిని.. నిన్న ఉదయం 6.50ని.లకు. ఇంటి నుండి బయటకు వెళ్లి సాయత్రం తిరిగి రాకపోవడంతో తెలిసిన వారికి ఫోన్ చేసిన వారివద్దకు కూడా రాలేదని చెప్పారు. రవళి ఆచూకీ లభించలేదు. దీంతో ఓయూ పోలీస్ స్టేషన్ లో రవళి తల్లి పద్మ పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.అదృశ్యమైన రవళి బ్లాక్ కలర్ పంజాబీ డ్రెస్ వేసుకుంది.ఎత్తు 4'8" ఉంటుందని, తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషలు మాట్లాడుతుందని పోలీసులు తెలిపారు.



# అఖిల భారత పద్మశాలి అన్నసత్రంలో ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ జయంతి వేడుకలు..

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**స్వాతంత్ర్య సమరయోధులు మాజీ మంత్రివర్యులు స్వర్గీయ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని యాదగిరిగుట్ట అఖిల భారత పద్మశాలి అన్నదాన సత్రంలో బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశాలి సంఘం అధ్యక్షులు కత్తుల సుదర్శన్ హాజరై కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు..పద్మశాలి సంఘం ప్రతినిధులు బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కొండ లక్ష్మణ్ బాపూజీ చేసిన స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని.బడుగు బహీన వర్గాలకోసం పోరాడిన యోధుడని, పద్మశాలిల హక్కుల కోసం దీక్షలు,ఉద్యమాలు చేశా దని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాట్రాన్ .చిలువేరు కాశినాథ్ పద్మశాలి. అధ్యక్షులు కత్తుల సుదర్శన్ రావ్ పద్మశాలి **కార్యనిర్వాహక అధ్యక్షులు:** దీకొండ జోగయ్య పద్మశాలి ఉపాధ్యక్షులు కూరపాటి వెంకటేశ్ పద్మశాలి చుంచు నాగభూషణం పద్మశాలి కోమటి



సత్యనారాయణ పద్మశాలి యెలుగం వెంకటమల్లు పద్మశాలి కోండై శ్రీధర్ ఉపేంద్రం పద్మశాలి **ప్రధాన కార్యదర్శులు:** చిక్కా దేవదాసు పద్మశాలిరచ్చ శ్రీనివాస్ పద్మశాలికోశాధికారి బడుగు మల్లేశం పద్మశాలి .సహాయ కార్యదర్శులు .వంగరి బాలనర్సయ్య పద్మశాలి మిర్యాల రంగయ్య పద్మశాలిపాశికంటి నాగమూర్తి



పద్మశాలి గుజ్జ బలరాములు పద్మశాలి దిడ్డి కె. లలితకుమార్ పద్మశాలి కార్యవర్గ సభ్యులు.గంజి సూర్యనారాయణ పద్మశాలి కోడూరి నర్సింహ్మ (రాజు) పద్మశాలి ప్రధాన కార్యదర్శిరచ్చ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

---

# ఎఫ్.బీ.హెచ్ ఆధ్వర్యంలో మూసీ వరదల 116వ వర్ధంతి

**- ప్రాణధాత చింత చెట్టుకింద 16వ స్మారక ఐక్య సమావేశం**

**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 28 :** 1908 మూసీ వరదల 116వ వర్ధంతిని పురస్కరించుకొని ఫోరం ఫర్ బెటర్ హైదరాబాద్(ఎఫ్.బీ.హెచ్), సివిల్ సొసైటీ గ్రూపులతో కలిసి శుక్రవారం అఫ్జల్‌గంజ్‌లోని ఉస్మానియా జనరల్ హాస్పిటల్ ఆవరణలోని ప్రాణధాత చింత చెట్టుకింద 16వ స్మారక, ఐక్య సమావేశాన్ని నిర్వహించారు. ఎఫ్.బీ.హెహెచ్ ప్రధాన కార్యదర్శి శోభా సింగ్ సభను స్వాగతించారు. అలాగే ఆవరణలో కొన్ని మొక్కలు నాటారు. ఎఫ్.బీ.హెహెచ్ అర్బన్, రీజినల్ ప్లానర్ మనికొండ వేదకుమార్ అధ్యక్షత వహించారు. స్మారక సమావేశం రామ్ నివాస్ పరాశర్ చింత చెట్టు యొక్క పాత్ర 1908 వరదల్లో దాని సహాయంపై అవగాహన కల్పించటంపై రచించిన 'ఆంకోన్ దేఖా హాల్ ఆఫ్ ఫ్లడ్స్' లావణి పాటను ఆలపించారు. ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ ఎస్.ఆర్.డీ ఆర్ఫనేజ్ విద్యార్థులు ప్రకృతిని ప్రధానాంశంగా తీసుకున్న స్వాగత గీతంతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా వేదకుమార్ మాట్లాడుతూ ప్రసిద్ధ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన కృషిని స్మరించుకున్నారు.




నగరంలోని నీటి వనరులను, మూసీ నదిని కాలుష్యం, ఆక్రమణల నుండి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. శుద్ధి చేసిన మిగతా నీటిని సురక్షితంగా నీటి వనరులు, మూసీ నదిలో విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా జనరల్ హాస్పిటల్ హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ డా.జై కిషెన్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కవిత, తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్ల సంఘం కన్వీనర్ శ్యామ్ ప్రసాద్ రెడ్డి, ఇన్స్ ట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ రమణ నాయక్, ఆర్కిటెక్ట్ మౌనిక జేబీఆర్ఏసీ, గవర్నమెంట్ సిటీ కాలేజ్ ప్రొఫెసర్ శ్రీనివాస్ దూసి, ఫిల్మ్ మేకర్ రఘురామ చంద్ర, ప్రఖ్యాత ఫోటో గ్రాఫర్ వీరేష్ బాబు, ల్యాండ్ స్కేప్ ఆర్కిటెక్ట్ శ్రీరామ్ రాజ్, ప్రొ. అన్వర్ ఖాన్, ఎఫ్బీహెచ్ డైరెక్టర్ కట్టా ప్రభాకర్, కో-ఆర్డినేటర్ సయ్యద్ ఖైజర్ బాష్, నరహరి, రాజలింగం, సుభాష్ రెడ్డి, ఎండీ అఫ్జల్, తురాబ్, శివరాణి, ఇలియాస్, శ్రీధర్, ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్, సెయింట్ జోసెఫ్, ప్రగతి, రోస్ బడ్స్, సెయింట్ జోసెఫ్ స్కూల్స్ విద్యార్థి, అధ్యాపకులు, సివిల్ సొసైటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలి: సిఐటియు

**తెలంగాణ వీణ/భూపాలపల్లి, సెప్టెంబర్-28:**సింగరేణి పరిశ్రమ రికార్డు స్థాయిలో రు.4701 కోట్ల లాభాలు అత్యుత్తమ అవార్డులు రికార్డు స్థాయిలో ఉత్పత్తులు సాధిస్తున్న ఇంత మంచి సంస్థకు ఆర్థిక సంక్షోభంలో ఉన్నదని దీనికి ప్రధాన కారణం గత ప్రభుత్వం అనుసరి అనుసరించిన విధానాలే కారణం, కరెంటు బొగ్గుడబ్బులు పరోక్షంగా గత ప్రభుత్వం 30 వేల కోట్లకు పైగా ఇవ్వక పోవటం వల్లనే ఈ దుస్థితి దాపరించిందని ఈరోజు కేటీకే1 ఇంక్లైన్ మొదటి షిప్ లో మరియు రెండవ స్విఫ్ట్ లో కేటీకే-5 ఇంక్లైన్ ద్వారా సమావేశంలో పాల్గొన్న సింగరేణి కాలనీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేబీసీసీ సభ్యులు మందార నరసింహారావు పేర్కొన్నారు. అందువల్లనే కెటీకె టు ఏరియాలో టిఆర్ఎస్ మరియు టీబీజీకేఎస్ లను ఘోరంగా ఓడించారని ఆయన పేర్కొన్నారు. దానినుంచి ప్రస్తుతం గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం గుణపాఠం తీసుకొని ఆ విధానాలను మార్చుకోవాల్సింది పోయి గతప్రభుత్వ విధానాలనే కొనసాగిస్తున్నట్లు అర్థమవుతుందని ఆయన అన్నారు అందులో భాగంగా లాభాల చెల్లింపులో జరిగిన విధానమే నిదర్శనమని అంతేకాకుండా కంపెనీకి రావలసిన డబ్బుల విషయంలో మరియు రాజకీయ జోక్యం కూడా సింగరేణి పై గత విధానాలను కొనసాగిస్తున్నట్లు అర్థమవుతున్నదని దేనిని కార్మికులు అర్థం చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అన్నిట్లో అన్ని ఉన్నా అల్లు నోట్లో శని చేనున్నట్లు కంపెనీ ఆర్థిక పరిస్థితి ఇంకా




దారుణంగా తయారవుతున్నదని ఆయన పేర్కొన్నారు కంపెనీకి చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించి ఆర్థిక సంక్షేమం నుండి గట్టెక్కించాల్సిన బాధ్యత ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పై ఉన్నదని రాజకీయ జోక్యం కూడా లేకుండా చేయాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వం పై ఉన్నదని ఆయన పేర్కొన్నారు. లాభాల ప్రకటనపై గెలిచిన సంఘం చేస్తున్న వాదనలు స్థూల లాభం నికర లాభం పై గందరగోళం సృష్టిస్తున్నారని నికర లాభం పై కేవలం 16.9 శాతమే సాధించి చెప్పుకోలేని పరిస్థితిలో ఈరోజు లాభాలను పక్కదారి పట్టించి కార్మికులకు అన్యాయం చేశారని ఆయన పేర్కొన్నారు. సొంత ఇంటి పథకం పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ మారుపేర్ల మార్పిడి వైద్య సౌకర్యం మెరుగుదల మొదలైన అనే సంక్షేమ కార్యక్రమాలు పై ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను నెరవేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు ఈ సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి కంపెటి రాజయ్య బ్రాంచ్ నాయకులు తోట రమేష్ శ్రీనివాస్ రత్నం మహేందర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి సిబ్బందిని కోరిన మాజీ ఎమ్మెల్యే



**తెలంగాణ వీణ/హైదరాబాద్: సెప్టెంబర్ 28:** శనివారం రోజున హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న,మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామానికి చెందిన అజ్మీరా ఫుల్ సింగ్ నాయక్ తల్లి, సువాలి ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

6 9 TV తెలుగు
తెలంగాణ వీణ
తెలుగు దినపత్రిక
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL







# ఎన్సీఏ నెట్స్‌లో పూర్తి స్థాయిలో బౌలింగ్ చేశాడు




భారత సంచలన పేసర్ మయాంక్ యాదవ్ త్వరలోనే అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్ సందర్భంగా ఈ యువ స్పీడ్‌స్టర్ టీమిండియా తరపున అరంగేట్రం చేయనున్నట్లు తెలుస్తోంది. కాగా దేశవాళీ క్రికెట్‌లో ఢిల్లీకి ఆడుతున్న ఫాస్ట్ బౌలర్ ఈ ఏడాది ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఎంట్రీ ఇచ్చాడు. మెరుపు వేగంతో దూసుకువచ్చే బంతులు విసరడంలో దిట్ట లక్నో సూపర్ జెయింట్స్‌కు ప్రాతినిథ్యం వహించిన ఈ రైటార్మ్ బౌలర్.. తన మెరుపు వేగంతో హాట్‌టాపిక్‌గా మారాడు. గంటకు 150కి పైగా కిలో మీటర్ల వేగంతో బంతులు విసురుతూ యువ బౌలర్లందరిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. లక్నో తరపున వరుసగా రెండు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు అందుకుని.. ఐపీఎల్ చరిత్రలో ఈ ఘనత సాధించిన మొదటి క్రికెటర్‌గా రికార్డులకెక్కాడు. అయితే, ఆ వెంటనే గాయం కారణంగా మయాంక్ జట్టుకు దూరం కావాల్సి వచ్చింది. పక్కటెముకల నొ?ప్పితో బాధపడుతున్న అతడు.. బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ(ఎన్సీఏ)కి చేరాడు. అక్కడి వైద్య బృందం పర్యవేక్షణలో చికిత్స పొందిన 22 ఏళ్ల మయాంక్.. ప్రస్తుతం పూర్తిగా కోలుకున్నాడు. మ్యాచ్ ఫిట్‌నెస్ కూడా సాధించాడు. ఈ విషయం గురించి బీసీసీఐ వర్గాలు మాట్లాడుతూ.. "గత నెల రోజులుగా మయాంక్ గాయం కారణంగా ఎలాంటి ఇబ్బందిపడలేదు. ఎన్సీఏ నెట్స్‌లో పూర్తి స్థాయిలో బౌలింగ్ చేశాడు. అతడు అంతర్జాతీయ క్రికెట్ అరంగేట్రానికి సిద్ధంగా ఉన్నాడా? లేదా? అని టీమిండియా సెలక్టర్లు ఆరా తీశారు. స్వదేశంలో వరుస టెస్టు సిరీస్‌లు ఉన్న కారణంగా.. బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్ సందర్భంగా ఎక్కువగా కొత్త ముఖాలకే చోటు ఇవ్వాలనే యోచనలో ఉన్నారు. మయాంక్ ఇక్కడ రోజుకు 20 ఓవర్ల పాటు వైట్‌బాల్‌తో ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఎన్సీఏలో అతడి ప్రదర్శన చూసిన తర్వాత.. టీమిండియా సెలక్టర్లు అతడి బంగ్లాతో టీ20 సిరీస్‌కు ఎంపిక చేస్తారనే నమ్మకం బలపడింది. ఎన్సీఏ కొత్త కార్యాలయం ప్రారంభోత్సవం కోసం టీమిండియా ఛీఫ్ సెలక్టర్ అగార్కర్ బెంగళూరుకు రానున్నాడు. అప్పుడు ఈ విషయంపై స్పష్టత వస్తుంది. అయినా.. మయాంక్‌ను కేవలం టీ20 ఫార్మాట్‌కే పరిమితం చేయాలని సెలక్టర్లు భావించడం లేదు. టీమిండియా ప్రస్తుత హెడ్‌కోచ్ గౌతం గంభీర్, బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ లక్నో సూపర్ జెయింట్స్‌తో ఉన్న సమయంలో మయాంక్‌ను దగ్గరగా గమనించారు. అతడి ప్రతిభ గురించి వారికి తెలుసు" అని టైమ్స్ ఆఫ్ ఇండియాతో వ్యాఖ్యానించాయి. దీనిని బట్టి బంగ్లాదేశ్‌తో అక్టోబరు 6-12 మధ్య జరుగనున్న టీ20 సిరీస్‌కు మయాంక్ యాదవ్ ఎంపిక కావడం ఖాయంగా కనిపిస్తోంది.

# రెండో రోజు ఆట వర్షార్పణం...



భారత్-బంగ్లాదేశ్ జట్ల మధ్య రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా కాన్పూర్‌లోని గ్రీన్ పార్క్ స్టేడియంలో రెండో మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో రెండో రోజు ఆట వర్షం కారణంగా ఒక్క బంతి కూడా వేయకుండానే రద్దయింది. తొమ్మిదేళ్ల తర్వాత ఇండియాలో ఈ పరిణామం చోటు చేసుకుంది. ఉదయం తేలికపాటి చినుకులు పడి.. ఆ తర్వాత భారీ వర్షం కురిసింది. దీంతో.. రెండవ రోజు గ్రీన్ పార్క్ స్టేడియంలో ఆట జరగలేదు. మొదటి రోజు కూడా వర్షం కారణంగా మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభమైంది. 35 ఓవర్ల ఆట తరువాత.. వర్షం కారణంగా ఆట రద్దు చేశారు. అంతకుముందు.. 2015లో దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు మ్యాచ్‌లో రోజంతా ఆడలేని పరిస్థితి ఏర్పడింది. 2015లో భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరిగిన నాలుగు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో రెండో మ్యాచ్‌లో వర్షం కారణంగా మ్యాచ్ డ్రా అయింది. బెంగళూరు వేదికగా జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన టీమిండియా కెప్టెన్.. ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 59 ఓవర్లలో అన్ని వికెట్లు కోల్పోయి 214 పరుగులు చేసింది. భారత్ 22 ఓవర్లలో 80 పరుగులు చేసినప్పటికీ ఆ తర్వాత మ్యాచ్ డ్రాగా ప్రకటించాల్సి వచ్చింది. ఇండియా వర్సెస్ బంగ్లాదేశ్ మ్యాచ్ విషయానికొస్తే.. రెండవ రోజు 11:15 గంటలకు వర్షం ఆగిపోయినప్పుడు గ్రౌండ్స్‌మెన్ మూడు సూపర్ సాపర్లను ప్రయోగించారు. వెలుతురు కూడా స్పష్టంగా లేదు.. దీంతో అధికారికంగా 2:15కి గేమ్‌ను రద్దు చేయాల్సి వచ్చింది. వాతావరణ శాఖ ప్రకారం.. ఆదివారం కూడా వర్షం పడే అవకాశం ఉంది. అయితే సోమ, మంగళవారాల్లో ఆకాశం నిర్మలంగా ఉంటుందని పేర్కొంది. ఈ క్రమంలో.. మ్యాచ్ డ్రా అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. తొలి రోజు వర్షం కారణంగా బంగ్లాదేశ్ 35 ఓవర్లు మాత్రమే ముగిసే సమయానికి మూడు వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసింది. భారత ఫాస్ట్ బౌలర్ ఆకాశ్ దీప్ బంగ్లాదేశ్ ఓపెనర్లు జకీర్ హసన్, షాద్మాన్ ఇస్లాంలను అవుట్ చేయగా.. రవిచంద్రన్ అశ్విన్ కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ శాంటో వికెట్ తీశాడు. తొలి టెస్టులో 280 పరుగుల తేడాతో విజయం సాధించిన భారత్ రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉంది.



## రేసింగ్ ట్రాక్‌పై స్టార్ హీరో దూకుడు.. కొత్త టీమ్‌తో హల్‌చల్..!

కోలీవుడ్ సూపర్ స్టార్ అజిత్ కుమార్ అంటే యాక్షన్ సినిమాలే కాదు రేసర్‌గా అతడి బైక్ విన్యాసాలు గుర్తుకొస్తాయి. స్పోర్ట్స్ బండిని రయ్‌మంటూ రాకెట్ స్పీడ్‌తో ఉరికించడమంటే అతడికి మహా సరదా. స్వతహాగా రేసర్ అయిన అజిత్ షూటింగ్ నుంచి కాస్త విరామం దొరికితే చాలు బైక్ , కారుఎక్కేసి లాంగ్ డ్రైవ్‌లకు వెళుతుంటాడు. ఇప్పటివరకూ రేసర్‌గానే మనందరికి తెలిసిన ఈ స్టార్ హీరో కారు రేసింగ్‌లోకి మరో ముందుడుగు వేశాడు. ఈమధ్యే అజిత్ సొంతంగా 'అజత్ కుమార్ రేసింగ్' అనే పేరుతో టీమ్‌ను ప్రారంభించాడు. పాపులర్ రేసింగ్ డ్రైవర్ అయిన ఫాబియన్ డఫ్లెక్స్ అజిత్ జట్టు తరపున బరిలోకి దిగనున్నాడు. త్వరలో జరుగబోయే 24 గంటల యూరోపియన్ సిరీస్ పోర్షే 992 జీటీ3 కప్ విభాగంలో అజిత్ రేసింగ్ టీమ్ పోటీ పడనుంది.

# సడన్‌గా మైదానం నుంచి హోటల్ చేరిన భారత్ జట్టు

కాన్పూర్‌లోని గ్రీన్ పార్క్ స్టేడియంలో భారత్-బంగ్లాదేశ్ మధ్య టెస్టు సిరీస్ చివరి మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో ఇప్పటి వరకు పెద్దగా ఆట ముందుకు సాగలేదు. మొదటి రోజు ఆటలో వర్షం కారణంగా మ్యాచ్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ కారణంగా 35 ఓవర్లు మాత్రమే వేయగలిగారు. అదే సమయంలో, ఆట రెండవ రోజు కూడా వర్షం ఆధిపత్యం కొనసాగించింది. కాన్పూర్‌లో శనివారం ఉదయం నుంచి భారీ వర్షం కురుస్తోంది. దీని కారణంగా ఆట ఇంకా మొదలుకాలేదు. ఇదిలా ఉంటే టీమిండియాకు సంబంధించిన ఓ పెద్ద వార్త బయటకు వచ్చింది. కాన్పూర్‌లో ఉదయం నుంచి వర్షం కురుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో రెండో రోజు ఆటలో ఆటగాళ్లు వార్మప్‌కు కూడా మైదానంలోకి రాలేకపోయారు. రెండు జట్లూ తమ డ్రెస్సింగ్ రూమ్‌లలో మాత్రమే కనిపించాయి. ఇదిలా ఉండగా వర్షం కారణంగా రెండో రోజు ఆట ఆలస్యంగా ప్రారంభం కావడంతో భారత్, బంగ్లాదేశ్ జట్లు రెండూ హోటల్‌కు చేరుకున్నట్లు వస్తున్నాయి. వాస్తవానికి, నేల ఇప్పటికీ కవర్లతో కప్పబడి ఉంది. వాతావరణం కూడా బాగోలేదు. ఇటువంటి పరిస్థితిలో, ఈ రోజు ఆట ప్రారంభమయ్యే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని, అందుకే ఇరు జట్లు ఈ నిర్ణయం తీసుకున్నాయని నమ్ముతున్నారు. మొదటి రోజు కూడా వర్షం ఆటకు అంతరాయం కలిగించింది. మైదానం తడిగా ఉండడంతో గంట ఆలస్యంగా ప్రారంభమైన మ్యాచ్ తొలి సెషన్‌లో 26 ఓవర్లు బౌల్ అయ్యాయి. ఆ తర్వాత రెండో సెషన్ కూడా 15 నిమిషాల ఆలస్యంతో ప్రారంభమైంది. అయితే, రెండో సెషన్‌లో కేవలం 9 ఓవర్లు మాత్రమే వేయగలిగారు. ఆ తర్వాత వెలుతురు సరిగా లేకపోవడంతో ఆటను నిలిపివేయాల్సి వచ్చింది. మ్యాచ్ ఆగిపోయిన తర్వాత భారీ వర్షం కారణంగా ఆరోజు ఆట రద్దయింది. అంటే రోజంతా మొత్తం 35 ఓవర్లు మాత్రమే ఆడగలిగారు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి బంగ్లాదేశ్ 35 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసింది. మోమినుల్ హక్ 40 పరుగులతో క్రీజులో ఉన్నాడు. అదే సమయంలో, ముష్ఫికర్ రహీమ్ కూడా 13 బంతుల్లో 6 పరుగులు చేసి నాటౌట్‌గా వెనుదిరిగాడు. మరోవైపు, తొలి రోజు ఆటలో భారత్‌కు అత్యంత విజయవంతమైన బౌలర్‌గా ఆకాశ్ దీప్ నిలిచాడు. 10 ఓవర్లలో 34 పరుగులు మాత్రమే ఇచ్చి ఇద్దరు బ్యాట్స్‌మెన్‌లను బలిపశువులను చేశాడు. దీని తర్వాత రవిచంద్రన్ అశ్విన్ మూడో వికెట్‌ను అందించాడు.

# లివింగ్‌స్టోన్ ఊచకోత.. ఒకే ఓవర్‌లో 28 రన్స్



ఇంగ్లండ్ స్టార్ ఆల్ రౌండర్ లియాన్ లివింగ్ స్టోన్ ఊచకోత చూపించాడు. ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ వేసిన ఓవర్లో లివింగ్‌స్టోన్ 28 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగిన వన్డే మ్యాచ్‌లో 39వ ఓవర్‌లో స్టార్క్ వేసిన ఓవర్‌లో లివింగ్‌స్టోన్ నాలుగు సిక్సర్లు, ఒక ఫోర్ బాదాడు. అందులో వరుసగా మూడు సిక్సర్లు కూడా ఉన్నాయి. వన్డే క్రికెట్‌లో ఏ ఆస్ట్రేలియన్ బౌలర్ ఇన్ని పరుగులు సమర్పించలేదు. ఇంతకుముందు సైమన్ డేవిస్, క్రెయిగ్ మెక్‌డెర్మాట్, జేవియర్ డోహెర్టీ, ఆడమ్ జంపా, కామెరాన్ గ్రీన్ అత్యధికంగా ఒక ఓవర్‌లో 26 పరుగులు ఇచ్చారు. 27 బంతుల్లో మూడు ఫోర్లు, ఏడు సిక్సర్ల సాయంతో 62 పరుగులతో లివింగ్‌స్టోన్ అజేయ ఇన్నింగ్స్‌తో ఇంగ్లండ్ 39 ఓవర్లలో ఐదు వికెట్లకు 312 పరుగులు చేసింది. వర్షం కారణంగా ఈ మ్యాచ్‌ను 39 ఓవర్లకు కుదించారు. బెన్ డకెట్ 62 బంతుల్లో 6 ఫోర్లు, ఒక సిక్స్ సాయంతో 63 పరుగులు, కెప్టెన్ హ్యారీ బ్రూక్ 58 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్సర్ సాయంతో 87 పరుగులు, జామీ స్మిత్ 28 బంతుల్లో 1 సాయంతో 39 పరుగులు చేశారు. కాగా.. ఆస్ట్రేలియా బౌలింగ్‌లో ఆడమ్ జంపా 66 పరుగులిచ్చి రెండు వికెట్లు తీశాడు. స్టార్క్ ఎనిమిది ఓవర్లలో 70 పరుగులు ఇచ్చాడు. ఇదిలా ఉంటే.. మిచెల్ మార్ష్, మ్యాక్స్‌వెల్, హేజిల్‌వుడ్‌లకు తలో వికెట్ పడగొట్టారు. 313 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా.. 24.4 ఓవర్లలో 126 పరుగులకు కుప్పకూలింది. దీంతో ఇంగ్లండ్ 186 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆస్ట్రేలియాకు చెందిన ఏడుగురు బ్యాటర్లు రెండంకెల స్కోరును నమోదు చేయలేకపోయారు. స్టీవ్ స్మిత్ (5), జోష్ ఇంగ్లిస్ (8), మార్నస్ లాబుషాగ్నే (4), గ్లెన్ మాక్స్‌వెల్ (2), స్టార్క్ (3లి) ఉన్నారు. కెప్టెన్ మార్ష్ 28, ట్రావిస్ హెడ్ 34 పరుగులు చేశారు. వీరిద్దరూ జట్టుకు శుభారంభం అందించి 52 బంతుల్లో 68 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. అయితే హెడ్ ఔట్ అయిన వెంటనే ఆస్ట్రేలియన్ జట్టు కుప్పకూలింది. ఇంగ్లండ్ తరపున మాథ్యూ పాట్స్ నాలుగు వికెట్లు తీయగా, బ్రైడన్ కార్సే మూడు, జోఫ్రా ఆర్చర్ రెండు వికెట్లు తీశారు. ఆదిల్ రషీద్‌కి ఒక వికెట్ దక్కింది. ప్రస్తుతం సిరీస్ 2-2తో సమంగా ఉంది.

# ఐపీఎల్‌లో నవశకం.. తొలిసారి మ్యాచ్ ఫీజు ప్రకటించిన బీసీసీఐ

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మెగా వేలానికి ముందే ఓ శుభవార్త. ఈ లీగ్‌లో ఆడుతున్న, ఆడాలనుకుంటున్న క్రికెటర్లకు భారత క్రికెట్ నియంత్రణ మండలి తీపి కబురు చెప్పింది. క్రికెటర్లకు మరింత ఆర్థిక లబ్ధి చేకూర్చేలా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఐపీల్ చరిత్రలో కొత్త ఒరవడికి శ్రీకారం చుడుతూ ఆ మెగా టోర్నీలో ఆడే క్రికెటర్లకు మ్యాచ్ ఫీజులు ప్రకటించింది. ఐపీఎల్ ఆడే క్రికెటర్లకు సైతం



మ్యాచ్ ఫీజు చెల్లించాలని బీసీసీఐ నిర్ణయం తీసుకుందని సెక్రటరీ జై షా వెల్లడించాడు. రాబోయే సీజన్ నుంచి ఐపీఎల్‌లో ప్రతి మ్యాచ్‌కు ఆటగాళ్లు రూ.7.5 లక్షలు ఫీజుగా అందుకుంటారని, తద్వారా ఒక ఎడిషన్‌లో ఒక్కో క్రికెటర్ రూ.1.05 కోట్లు ఆర్జిస్తారని షా వివరించాడు. 'ఐపీఎల్‌లో అన్ని లీగ్ మ్యాచ్‌లు ఆడే క్రికెటర్‌కు ఒక ఎడిషన్‌లో రూ. 1.05 కోట్ల ఆదాయం సమకూరనుంది.

GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# అబుదాబి వేదికగా ఐఫా సినీ పండగ

## - సందడి చేసిన భారతీయ సినీ తారలు












ఐఫా 2024 సినీ పండగ అబుదాబి వేదికగా అంగరంగ వైభవంగా జరుగుతోంది. దక్షిణాది, ఉత్తరాది తారలు ఈ వేడుకలో సందడి చేస్తున్నారు. చిరంజీవి 'ఔట్ స్టాండింగ్ అచీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా' పురస్కారం' అందుకోగా సమంత వుమెన్ ఆఫ్‌ది ఇయర్ అవార్డును సొంతం చేసుకున్నారు. సినీరంగంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఐఫా అవార్డుల వేడుక అబుదాబి వేదికగా ఘనంగా జరగడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఈవెంట్‌లో బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్, కోలీవుడ్ నుంచి నటులు హాజరై సందడి చేస్తున్నారు. స్టార్ నటులు సమంత, రానా, వెంకటేశ్, బాలకృష్ణ, చిరంజీవి, ఐశ్వర్య రాయ్ బచ్చన్, కృతి సనన్, కీర్తి సురేశ్, మృణాల్ ఠాకూర్, నాని, ఏఆర్ రెహమాన్, ఊర్వశి రౌతేల, షాహిద్ కపూర్ తదితరులు సందడి చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట తెగ వైరల్‌గా మారాయి. గోల్డెన్ లెగసీ అవార్డును కరణ్‌జోహార్ చేతుల మీదుగా బాలకృష్ణ అందుకున్నారు. వేదికపై టాలీవుడ్ అగ్ర హీరోలైన చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేశ్ సందడి చేశారు. ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఔట్ స్టాండింగ్ అచీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా- చిరంజీవిఔట్ స్టాండింగ్ కాంట్రిబ్యూషన్ ఆఫ్ ఇండియన్ సినిమా - ప్రియదర్శన్, ఉమెన్ ఆఫ్ ది ఇయర్ - సమంత గోల్డెన్ లెగసీ అవార్డు - బాలకృష్ణ, ఉత్తమ చిత్రం (తమిళం) - జైలర్‌కు దక్కాయి.




# అమరన్...మేజర్ ముకుంద వరదరాజన్ జీవితం

శివ కార్తికేయన్, సాయిపల్లవి జంటగా నటిస్తోన్న చిత్రం 'అమరన్' . ఉగ్ర దాడిలో అమరుడైన మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవితం ఆధారంగా దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి రూపొందిస్తున్న చిత్రమిది. శివ కార్తికేయన్ ముకుంద్ పాత్ర పోషిస్తుండగా ఆయన సతీమణి ఇందు రెబెకా పాత్రలో సాయిపల్లవి నటిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా సాయిపల్లవి రోల్‌ను పరిచయం చేస్తూ చిత్రబృందం శుక్రవారం ఓ స్పెషల్ వీడియో షేర్ చేసింది. ఇందుగా సాయిపల్లవి యాక్టింగ్ చూసి సినీప్రియులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె వారికి ధన్యవాదాలు చెప్పారు. అనంతరం తన రోల్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నేను ఇప్పటివరకూ బయోపిక్‌లో నటించలేదు. వచ్చిన ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ.. పాత్రను అర్థం చేసుకొని.. దానికి అనుగుణంగా వర్క్ చేశా. భావోద్వేగాలకు పూర్తి న్యాయం చేయాలనుకునేదాన్ని. 'అమరన్' ఆఫర్ వచ్చిన తర్వాత ఈ రోల్‌కు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలనుకున్నా. ముకుంద్ సతీమణి ఇందు రెబెకాను కలిశా. ఆమెతో ఎన్నో విషయాల గురించి మాట్లాడా. పాత్రకు సంబంధించిన ఎమోషన్స్ గురించి అవగాహన పొందా అని సాయిపల్లవి తెలిపారు. శివ్ అరూర్, రాహుల్ సింగ్ రాసిన 'ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్' అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ జీవిత కథ ఆధారంగా రూపొందిన చిత్రమిది. రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై కమల్‌హాసన్ దీనిని నిర్మిస్తున్నారు. జీవీ ప్రకాశ్ స్వరాలు అందిస్తున్నారు. ఆర్మీ ఆఫీసర్ పాత్ర పోషించేందుకు తొలుత చాలా కష్టమనిపించిందని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పారు శివ కార్తికేయన్. కశ్మీర్ వెళ్లి సైనికుల బాధ్యతల గురించి తెలుసుకున్నానని, వారి కష్టం ముందు తాను పడిన శ్రమ తక్కువ అనిపించిందన్నారు. 'అమరన్' కథ విన్నాక నిద్ర పట్టలేదని, ఎలాగైనా ఆ స్టోరీని తెరకెక్కిం చాలని నిర్ణయించుకున్నట్టు గతంలో ఓ ప్రెస్‌మీట్‌లో తెలిపారు. అక్టోబరు 31న తెలుగు, తమిళంలో విడుదల కానుంది. తెలుగు రాష్ట్రాల్లో సుధాకర్ రెడ్డి, నిఖిత రెడ్డి సంయుక్తంగా శ్రేష్ఠ్ మూవీస్ పతాకంపై విడుదల చేస్తున్నారు.










Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written